ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66, పేజీలు : 10+4 వెల : 6.50


బిజెపిలో చేరిన ఆంటోనీ కుమారుడు 5లో

విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

పేదల ఆరోగ్యం కోసమే ఈ వినూత్న విధానం

ఇళ్లవద్దకే డాక్టర్ వచ్చి ఉచితంగా మందులిస్తారు..

చిలకలూరిపేటలో పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా




గురువారం పల్నాడుజిల్లా లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీడాక్టర్ విధానం' ప్రారంభసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, పాల్గొన్న నాయకులు, ప్రజలు

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలవబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగసభకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఎం ప్రసంగిస్తూ, పేదవాడు వైద్యంకోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ రోజునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్దాయిలో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. డాక్టర్ కోసం మీరు వెళ్లవలసిన అవసరం లేదని, మీ ఇంటికే డాక్టర్ వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేయడంజరుగుతుందన్నారు. వైద్య సేవలు ≫2



## వైభవంగా కోదండరాముని రథోత్సవం

### రామనామ స్మరణలతో మార్మోగిన పుర వీధులు

**ఒంటిమిట్ట, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వారి శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సీతారామలక్ష్మణులు సమేత కోదండ రాముల వారు రథాన్ని ఆదిష్టించి గ్రామ పుర వీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు కోలాటలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. ఆడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు ఆత్మరదికుడు శరీరమే ఉధం బుద్ది సారథి మనస్సు పగ్గ ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రధంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని ఆత్మ ఆందుకు బిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ఏర్పాట్లు చేసామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నేటినుంచి ప్రారంభిస్తున్నట్లు సజ్జల ఇప్పటికే ప్రకటించారు. ఇదే అంశంపై గురువారం మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఏడు లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1.60 కోట్ల ఇళ్లకు వెళ్తారన్నారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు మాట్లాడతారని తెలిపారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించి వెళ్తారని తెలిపారు.అన్ని కులాలు, మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను కుడా కలుస్తారని తెలిపారు. గతంలోపాలన ఏవిధంగా జరిగింది, ≫2




## రేపు తిరుపతికి 'వందే భారత్'

### సికింద్రాబాద్ నుంచి స్మార్ట్‌సిటీకి సూపర్‌ఫాస్ట్ రైలు

### పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోడీ

**తిరుపతి,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి యాత్రికులు,భక్తులు నిత్యం లక్ష మందికిపైగా వస్తున్నారు. అనేక రాష్ట్రాలు, ప్రాంతాలనుంచి తిరుపతికి వచ్చే భక్తులు ఎంత త్వరగా గమ్యస్థానం చేరుకుంటే అంత సంతోషం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకోసం మధ్యతరగతి వర్గాలవారికోసం రైల్వేశాఖ దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి నేరుగా రైళ్లను తిరుపతి రైల్వే స్టేషన్‌కు నడుపుతోంది. ఇక్కడకు విచ్చేసే లక్షమంది యాత్రికుల్లో రైళ్లలో ప్రయాణిస్తున్నవారి సంఖ్య సరాసరి 40వేల మందివరకు ఉన్నారు. యాత్రికుల సంఖ్య,ప్రయాణీకుల రద్దీసంఖ్యను బట్టి కేంద్రప్రభుత్వం ఆధీనంలోని రైల్వేశాఖ తిరుపతికి దాదాపు 70వరకు రైళ్లను నడుపుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్‌ల నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పద్మావతి, రాయలసీమ, సెవెన్‌హిల్స్ రైళ్లు వారంలో అన్ని రోజులు నడుస్తున్నాయి. ఇవన్నీ సాధారణ రైళ్లు కావడంతో దాదాపు 12-14గంటలు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇవేగాక ≫2

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీగా ఐఎఎస్ అధికారులను బదిలీ చేసారు.వీరిలో 8 జిల్లాలకు నూతన కలెక్టర్లను నియమించారు. వీరిలో సీనియర్ ఐఎఎస్‌లకు ఇప్పటి వరకు ఉన్న బాధ్యతలకు తోడుగా కొత్త బాధ్యలు అప్పగించారు.వీరి బదిలీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఐఎఎస్ అధికారుల్లో శాఫ్ అధికారిగా హార్షవర్ధన్, సౌరభ్‌గౌర్ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రభుత్వ ప్రాతినిధ్య అధికారిగా నియమితులయ్యారు. ఆర్పీ సిసోడియా వంటి ఐఎఎస్ అధికారుల బదిల్లో కీలక బాధ్యతలను అప్పగించారు.అనంతపురం,బాపట్ల తదితర 8 జిల్లాలకు నూతనంగా,బదిలీపై కలెక్టర్లు నియమించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## శిశుమరణాల నియంత్రణకు చర్యలు

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలు శ్రద్ధగా అమలు చేయండి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.అప్పుడే పుట్టిన పిల్లలు తగిన బరువులేకపోవడం,రక్తహీనతతో ఉండటాన్ని గుర్తించి వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణను ఇచ్చేందుకు చర్యలు పెట్టింది. గ్రామాల్లో తరచుగా పలువురు మహిళల్లో గుర్తిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు వైద్యసేవలుపరంగా ఖర్చుతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమస్యకు గ్రామీణ ప్రాంతాల్లో కారకాలు గుర్తించిన అంశాలు నియంత్రిస్తున్నారు. బాలింతలు, చూలింతల్లో రక్తహీనత అనే సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్దను పేడుతుంది. కీలకంగా స్త్రీల్లో అనారోగ్యంశాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంలో నిరంతరం వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిసంక్షేమశాఖ సమన్వయం చేసుకుంటూ కార్యచరణను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. సమాచారశాఖ,స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార యంత్రాంగాల ద్వారా అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ నవజాత శిశు మరణాల నియంత్రణ పెట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంపూర్ణపోషణ్,సంపూర్ణపోషణ్ ప్లస్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృతహస్తం, మధ్యాహ్న భోజన పథకం బాలామృతం, వైయస్ఆర్ బాలసంజీవనికి అదనంగా వైఎస్సార్ పథకాలను మనం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వాటి కార్యచరణ మనకు అత్యవసరమన్నారు. పిల్లలు,తల్లుల సంక్షేమంమనకు ముఖ్యమన్నారు.. పిల్లలకు హెల్దీబాడీ, హెల్దీమైండ్ చాలా ముఖ్యమన్నారు.ఆ పిల్లలు,తల్లుల సంక్షేమ కోసం చాలిచాలనీ రీతిలో నిధులను ఇచ్చేవారన్నారు.మన ప్రభుత్వంలో ఆ పరిస్దితి లేదన్నారు. పిల్లలు,తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్దితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో.పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్ధితుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన ≫2



## శిక్షణలో అపశ్రుతి: నేవీ అధికారి మృతి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కోల్‌కతాలో పారా గ్లైడిరగ్ శిక్షణలో జవాన్ మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేవీ అధికారి చంద గోవింద్ (31) మృతిచెందారు. విజయనగం జిల్లా చీపురుపల్లి మండలం పర్లకు చెందిన గోవింద్.. పానాఘర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గోవింద్ పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ విధి నిర్వహణలో అసువులుబాసారు. ఈ విషాద వార్త అందరినీ కలిచివేస్తోంది. పర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. చందక ≫2

## పవన్ ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

### బిజెపి హైకమాండ్ ఇచ్చిన సందేశమేమిటి?

### ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు

### పొత్తుల మాటేమిటి?



**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బిజెపి మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామనికానీ పవన్ అంగీకరించలేదని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బిజెపి నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపి అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కల్యాణ్ కలవని ప్రధాని మోడీ, బిజెపి అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కల్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బిజెపి తరుపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోడీని కలిశారు. పవన్‌కల్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికలో బిజెపినే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కల్యాణ్‌కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బిజెపి హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కల్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బిజెపితో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేననేతలు మీడియాఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కల్యాణ్ కు నివేదికలు వెళ్లడంతో పవన్‌విషయంలో ప్రయారిటీ ≫2

## ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 5లో




శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్

## అభివృద్ధికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

### జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నీ గాలిమాటలే..

### బిసి సంక్షేమం కూడా టిడిపి హయాంలోనే: నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టిడిపి హయాంలో చేసిన అభివృద్దే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టిడిపి హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్దం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలు తప్పించి అభి వృద్ది ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా.. మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వరోజుపూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని ≫2



గురువారం జరిగిన 'ఫ్యామిలీ డాక్టర్' సభావేదికపై సీఎం జగన్‌తో మంత్రి రజిని

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

≫ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తున్నామని వివరిస్తారు. మీరు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ సాయం అందితేనే తమకు ఓటేయమని జగన్ అంటున్నాన్నారు.ప్రపంచంలో ఎవ్వరు ఇలా ధైర్యంగా అడగలేదన్నారు. ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతున్నది కూడా అసెంబ్లీ సాక్షిగా సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. సంబంధిత క్యాలెండరును విడుదల చేసారన్నారు.అప్పట్లో జన్మభూమి కమిటీ జలగలు ప్రజల్ని పీడించాయన్నారు. అర్హులైన సంక్షేమ పథకాలను ఆ కమిటీ సభ్యులే దోచుకునే తిన్నారన్నారు.ఇప్పుడు లంచాలు లేకుండా లబ్దిదారుల అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నామన్నారు.గృహ సారధులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఐదు ప్రశ్నలు వేస్తారన్నారు.వారి నుండి జగన్ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.ఇది పూర్తిగా తమ పార్టీపరంగా జరుగుతున్న కార్యక్రమం అన్నారు.పార్టీ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలే గృహసారధులుగా ఉంటారన్నారు.ప్రజలందరికి సంక్షేమం అందాలనే లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు.ఎన్నికల వాగ్దానాలు 95శాతం పూర్తి చేసారన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సిఎం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి పథకం అర్హులున్న వారికి అందాలన్నదే సిఎం జగన్ అభిమతమన్నారు.తనకు అర్హత ఉన్నా సంక్షేమం అందలేదన్న లబ్దిదారులు రాష్ట్రంలో ఉండకూడదని సిఎం జగన్ ఇప్పటికే స్పష్టం చేసారు.తమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలకు అందుతున్నది లేనిది, ఇంకా ఎటువంటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనేది తెలుసుకునేందు కోసమే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి ఎంఎల్ఎ, ప్రతి మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప,గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన పనులు చేయడానికి తక్షణ ప్రతిపాదికన నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.పార్టీ పరంగానే ఆ అంశాల గురించి ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడానికి,గుర్తించిన సమస్యల పరిష్కారానికి "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# నేవీ అధికారి మృతి

≫గోవింద్ కోల్‌కతాలో పారాచూట్ శిక్షణకు వెళ్లారు. శిక్షణ సమయంలో హెలికాప్టర్ నుండి జారిపడిన గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రమాదం జరిగింది. శిక్షణలో భాగంగా గోవింద్ తన రెండు చేతులను సహచరుల సహాయంతో పట్టుకొని గాల్లో తేలియాడారు. చేతులు జారిపోవడంతో కిందకు పడిపోతున్న గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోక మృతిచెందారు. బుర్ద్వాన్ జిల్లాలోని పనాగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్ కమాండో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెల్లడించింది. తీవ్ర గాయాలతో ఉన్న కమాండో గోవింద్‌ను వెంటనే బార్ణోరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మరణించారని ధృవీకరించారు. నేడు స్వగ్రామానికి చందక గోవింద్ మృతదేహం చేరుకోనుంది.

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

≫ మీ ఇంటికి నడిచివస్తున్నాయి అని తెలిపారు. పేదలు ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అనేకమంది వివిధ రోగాలతో మంచానికే పరిమితమైనవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఇంటికి వెళ్లి వైద్యం అందించేందుకే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టటం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజులలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు అవలంబించే రోజులు రానున్నాయని తెలిపారు. ఈ విధానంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రోగుల సంఖ్యను, వారికున్న దీర్ఘకాలిక వ్యాధులను, ఇతర జబ్బులను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. ఆ రికార్డు ఆధారంగా వారికి విలేజ్ క్లినిక్‌లో ఉన్న వైద్యులచేత ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో 14రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ క్లినిక్‌లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం చేసేటప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ డాక్టర్లను సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన డాక్టర్లను, వైద్య సిబ్బందిని, ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండే ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఇదికూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. దేవుడిదయతో, ప్రజల ఆశీస్సులతో రాబందుల్లాంటి ప్రతిపక్షాలతో ఒంటరిపోరాటం చేస్తున్నానని తెలిపారు. నాకు వ్యతిరేకంగా రెండు పత్రికలు, నాలుగు టివిచానళ్లు, ఒక దత్తపుత్రుడు నిలబడినా నేను భయపడేదిలేదని, మీ ఆశీస్సులతో తిరిగి 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రి విడదలరజిని చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులను కోరారని వాటిని తీర్చవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. ఎమ్మెల్యే అడిగిన మున్సిపాలిటిలో పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం అమృత్ పథకం పూర్తి కావటానికి రూ.63కోట్లు నిధులు కావలసి ఉంటుందని అడిగారని దానిని ప్రభుత్వం నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల ఖబరస్తాన్ కోసం 3ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారని, దానికి కూడా వెంటనే కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు వేదికపైనుంచే ఆదేశాలు జారీ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అంబేద్కర్ భవన్, కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల సక్రమంగా పనిచేయక రైతాంగానికి ఇబ్బందులు ఉన్నాయని వాటిని పునరుద్ధరించడానికి కావలసిన నిధులు కూడా కోరిన కోరిక మేరకు వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామన్నారు.

**నాకు రాజకీయభిక్ష పెట్టిన సీఎం జగన్: మంత్రి రజని**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సాధారణ బిసి మహిళ అయిన తనకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా పోటీచేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని, అనంతరం తనకు క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వటం రాజకీయంగా మీరు పెట్టిన భిక్షేనని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా తెలిపారు. తాను బ్రతికినంతకాలం మీ ఆశయసాధనే లక్ష్యంగా, మీరు నాకు అప్పగించిన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులకు నిధులను, వివిధ వర్గాలకు చెందిన భవనాలను నిర్మించాలని, ఎత్తిపోతల పథకాలు పునర్నిర్మాణానికి సహాయం కావాలని, పట్టణ మంచినీటి పథకానికి రూ 63కోట్లు నిధులు కావాలని, మంచి మనస్సుతో వాటిని ఈ వేదిక ద్వారా తెలియచేసేరని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

**సీఎం జగన్‌కు ఘనస్వాగతం**

కాగా తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆమె భర్త విడదల కుమారస్వామి, ఆమె మామ విడదల లక్ష్మీనారాయణ, మరిది విడదల గోపి స్వాగతం పలికారు. శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తొలుత లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. క్లినిక్, వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తదుపరి వారందరితో ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ గ్రూఫ్ ఫోటో దిగారు. కాగా వేదికపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రి క్రిష్టినా, శాసనసభ సభ్యుడు పిన్నింటి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఈ సభకు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గానుంచి సుమారు 15వేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పుర్‌ధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రిఅమిత్‌షా

# గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆ ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన మరణాన్ని జయించిన పునరుత్థానం పొందిన రోజు ఈస్టర్ అన్నారు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు.మానవాళి పట్ల ప్రేమ,నిస్వార్థంతో పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

≫ పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లల మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్టుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్నీ తెలిసినా కూడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. 55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పీపీ-1,పీపీ-2లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు.గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడి పాలు, అన్నం, పప్పు, కూరగా యలు, ఆకుకూరలు, గ్రుడ్లు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారులపై నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87. 12కోట్లు ఖర్చుచేయనున్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 158862
2nd Prize Rs.7000/- 39649
3rd Prize Rs.3500/-
06930 09885 29839 32246 48848
50727 58691 67202 79922 90946
4th Prize Rs.200/-
0321 0824 3394 3398 5654 6660 7735
8925 9497 9628
5th Prize Rs.100/-
1778 2106 5687 5938 6250 6864 7157
7271 8028 9331
6th Prize Rs.50/-
0106 1985 3553 4815 6058 7656 8780
0236 2040 3685 4842 6095 7821 8805
0623 2132 3844 4933 6254 7827 8871
0779 2177 3901 5088 6259 7914 9154
0915 2261 4310 5115 6538 8064 9207
0962 2306 4320 5192 6622 8150 9217
1004 2376 4330 5258 6801 8201 9411
1164 2483 4364 5469 6978 8290 9614
1496 2685 4429 5490 7191 8386 9615
1715 2714 4520 5516 7242 8399 9640
1742 2715 4563 5526 7247 8400
1794 2763 4681 5605 7317 8412
1838 2926 4700 5718 7370 8447
1854 3055 4740 5936 7385 8598
1945 3252 4811 5987 7545 8684

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 135134
2nd Prize Rs.7000/- 30026
3rd Prize Rs.3500/-
03122 06102 06682 15587 49506
71907 73176 76305 79128 93666
4th Prize Rs.200/-
0290 0468 1214 1336 4943 5384 6550
6930 8391 9210
5th Prize Rs.100/-
0070 1085 1400 1414 6053 6302 7613
8694 9452 9808
6th Prize Rs.50/-
0035 2129 3766 4881 6341 8115 9215
0148 2168 3827 4957 6368 8140 9229
0193 2339 3905 4986 6520 8143 9301
0439 2417 3906 5095 6686 8480 9372
0891 2537 3988 5219 6849 8513 9428
1141 2629 4075 5266 6978 8570 9687
1181 2826 4086 5298 7116 8648 9811
1487 2915 4103 5376 7290 8683 9849
1627 3307 4104 5391 7537 8878 9930
1646 3361 4175 5490 7629 8922 9995
1870 3420 4183 5979 7661 8972
1878 3481 4205 5998 7727 8992
1879 3652 4207 6113 7883 9086
1895 3677 4497 6129 7994 9099
1946 3714 4687 6255 8027 9170

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 249386
2nd Prize Rs.7000/- 41530
3rd Prize Rs.3500/-
00521 18420 19628 20798 28048
30519 40058 41992 57782 82434
4th Prize Rs.200/-
0077 0129 1406 3062 3659 4593 5278
7926 8807 8823
5th Prize Rs.100/-
0740 0827 4332 5592 6025 6233 7769
8677 9122 9331
6th Prize Rs.50/-
0107 1827 2813 5025 6347 8231 9173
0195 1894 3057 5053 6433 8243 9205
0250 2001 3091 5145 6509 8383 9466
0316 2033 3106 5389 6919 8399 9502
0631 2071 3177 5394 7083 8419 9574
0764 2146 3369 5412 7256 8514 9636
0814 2255 3531 5488 7370 8547 9693
0990 2276 3607 5596 7488 8549 9782
1003 2471 3713 5597 7539 8624 9808
1110 2551 3772 5643 7603 8645 9811
1304 2595 3917 5686 7703 8728
1465 2660 3958 5805 7956 8775
1563 2667 4094 5896 8017 8809
1737 2753 4511 5949 8129 8875
1819 2772 4582 6074 8153 8962

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 479148
2nd Prize Rs.7000/- 89516
3rd Prize Rs.3500/-
13294 38631 48182 48667 54362
55255 57291 83692 88643 94378
4th Prize Rs.200/-
0350 2268 2821 3326 3337 4349 4845
5393 5840 9396
5th Prize Rs.100/-
0077 0295 0670 2066 4062 6404 7264
8044 8341 9117
6th Prize Rs.50/-
0086 1809 3047 4343 5885 7571 9236
0095 2072 3196 4421 6157 7648 9251
0197 2089 3252 4434 6183 7706 9295
0248 2100 3284 4601 6201 7708 9338
0511 2168 3486 4772 6237 7846 9354
0632 2183 3547 4825 6343 7950 9460
0685 2210 3581 4933 6388 8118 9740
0864 2322 3611 4938 6391 8290 9866
0904 2484 3799 4955 6535 8371 9879
0912 2516 3931 5152 6608 8386 9956
1486 2527 3966 5243 6657 8412
1534 2624 3967 5411 6761 8426
1592 2918 4021 5427 7123 8956
1671 2924 4137 5772 7153 9158
1769 2928 4325 5862 7163 9187

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 972893
2nd Prize Rs.7000/- 46300
3rd Prize Rs.3500/-
03987 21513 23710 54072 55775
59197 63928 68622 69220 99553
4th Prize Rs.200/-
0431 0823 2023 4025 5101 5397 7430
7748 7752 8621
5th Prize Rs.100/-
2308 2409 4087 5005 5220 5574 5630
6205 6473 7897
6th Prize Rs.50/-
0087 1302 2465 3370 5115 6956 8882
0217 1374 2486 3707 5134 7092 8919
0328 1420 2508 3717 5339 7466 9090
0457 1548 2530 3827 5386 7483 9411
0523 1616 2597 3840 5425 7528 9461
0703 1724 2686 3878 5512 7638 9491
0874 1839 2723 3973 5741 7702 9610
0887 1849 2864 3978 5800 8363 9616
0918 1957 2918 4096 5970 8411 9814
0958 2080 3044 4305 6028 8455 9931
1101 2132 3057 4396 6093 8469
1112 2181 3060 4457 6302 8625
1121 2292 3071 4607 6384 8720
1147 2307 3173 4729 6392 8776
1241 2434 3324 4959 6826 8823

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 662875
2nd Prize Rs.7000/- 58163
3rd Prize Rs.3500/-
11796 15726 44854 52123 65994
71189 72121 82235 82591 86778
4th Prize Rs.200/-
0979 1600 2295 2484 3096 4969 5885
6100 6436 6582
5th Prize Rs.100/-
0091 1325 3846 4459 4910 5704 5928
7919 8576 9739
6th Prize Rs.50/-
0089 1726 3674 5445 6910 8252 9115
0135 2145 3715 5467 6955 8308 9264
0158 2239 3735 5630 6959 8322 9322
0336 2393 4003 5695 7231 8404 9397
0524 2776 4051 5827 7284 8549 9408
0621 2827 4428 5841 7299 8645 9767
0660 2924 4487 5890 7352 8652 9788
0766 2933 4538 6019 7414 8657 9839
0769 3045 4779 6154 7465 8691 9993
0882 3129 4815 6207 7472 8724 9998
0980 3445 4839 6527 7495 8824
1240 3454 5101 6531 7655 8846
1243 3478 5223 6539 7845 8958
1516 3494 5255 6592 8126 9051
1604 3635 5376 6760 8206 9058

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 113624
2nd Prize Rs.7000/- 54840
3rd Prize Rs.3500/-
08409 08453 27128 37989 44197
52893 72826 83504 87831 88155
4th Prize Rs.200/-
0678 2557 2611 3891 4155 4491 5086
5619 6049 8451
5th Prize Rs.100/-
2846 3988 4276 4302 4746 6089 6512
9432 9585 9936
6th Prize Rs.50/-
0035 1054 3016 4475 5790 7352 8744
0216 1197 3052 4512 5824 7387 8853
0258 1422 3059 4524 5953 7592 8926
0310 1462 3093 4574 5973 7593 8949
0415 1916 3216 4587 5991 7679 9029
0422 1969 3552 4814 6156 7699 9050
0540 1974 3586 4868 6209 7778 9110
0565 2165 3620 4960 6381 7784 9369
0628 2215 4066 4993 6396 7855 9453
0638 2350 4165 5048 6513 8032 9680
0782 2397 4238 5074 6532 8312
0911 2423 4293 5104 6613 8376
0954 2563 4304 5116 6791 8410
0967 2649 4321 5457 6826 8438
1048 2882 4402 5617 7210 8740

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 393259
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
40449 45604 46644 64861 73495
75281 87964 88110 95891 98996
4th Prize Rs.200/-
0945 2858 3269 4139 5082 6315 8021
8134 8150 9234
5th Prize Rs.100/-
1681 2169 3216 3821 3876 4094 6637
8747 9084 9364
6th Prize Rs.50/-
0110 1801 3243 4908 6120 7142 9160
0120 1863 3477 4984 6142 7169 9191
0132 1895 3569 5122 6172 7281 9247
0182 2240 3581 5143 6448 7283 9328
0215 2302 3697 5297 6452 7495 9367
0264 2373 3777 5321 6552 7613 9369
0433 2531 4053 5392 6565 7679 9408
0441 2552 4070 5474 6576 7710 9556
0518 2560 4076 5660 6621 7750 9580
0593 2587 4218 5781 6650 7851 9721
1070 2617 4464 5836 6651 7959
1329 2677 4477 5885 6694 8512
1346 2703 4557 5936 6754 8832
1534 2788 4709 5980 6758 8835
1631 2872 4858 6096 6778 8881

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 549128
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
01531 03354 26453 36546 52968
58594 68067 72497 75216 81587
4th Prize Rs.200/-
0128 0344 1153 1445 3162 3478 4003
5513 6252 7580
5th Prize Rs.100/-
2747 3595 4166 5384 5425 6395 7217
7322 7730 8923
6th Prize Rs.50/-
0060 1175 2562 4093 5490 6727 9075
0135 1201 2592 4366 5627 6747 9104
0257 1305 2751 4373 5644 6895 9195
0274 1329 2884 4440 5690 6952 9208
0309 1452 2890 4487 5879 7263 9218
0317 1457 3164 4634 5886 7329 9340
0362 1685 3466 4669 5963 7424 9672
0438 1771 3570 4749 6176 7539 9775
0678 1854 3670 4826 6180 8044 9865
0696 2212 3735 5036 6251 8381 9984
0699 2230 3816 5066 6313 8540
0732 2260 3948 5129 6410 8755
0743 2365 4011 5167 6493 8792
0811 2491 4086 5169 6532 8909
0963 2510 4092 5360 6625 9027

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 263673
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
01770 04504 07682 33120 47542
67869 76924 86495 90263 91975
4th Prize Rs.200/-
0084 1721 2802 7212 7328 7444 7747
7871 8647 9507
5th Prize Rs.100/-
0026 0429 0606 1149 1629 2897 3893
4130 4800 6232
6th Prize Rs.50/-
0135 1139 3594 4891 6540 7757 9353
0246 1365 3639 5048 6714 7834 9428
0361 1528 3709 5101 6814 7977 9464
0446 1941 3762 5123 6950 8067 9541
0462 2354 3883 5311 7090 8151 9785
0464 2420 3933 5331 7248 8184 9826
0475 2491 3934 5498 7424 8229 9879
0619 2524 3994 5583 7436 8317 9891
0624 2589 4009 5842 7459 8484 9894
0636 2609 4109 5878 7521 8538 9910
0681 2931 4193 6063 7523 8689
0812 3080 4232 6087 7566 9084
0828 3222 4238 6242 7623 9132
0873 3245 4453 6285 7689 9139
0905 3421 4766 6498 7753 9264

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 893939
2nd Prize Rs.7000/- 14638
3rd Prize Rs.3500/-
17968 24715 34674 35485 46862
57413 64553 76942 86442 90645
4th Prize Rs.200/-
4266 5093 5771 6000 6376 6943 7082
7899 9633 9740
5th Prize Rs.100/-
1196 2976 3599 7216 8576 9081 9719
9776 9819 9851
6th Prize Rs.50/-
0026 1459 2384 4307 5698 7692 9339
0150 1493 2419 4604 5916 7851 9341
0408 1521 2573 4613 5920 7928 9351
0495 1594 2879 4630 5938 7995 9427
0749 1619 2990 4650 6103 8071 9545
0833 1641 3064 4707 6530 8072 9577
0839 1773 3128 4841 6560 8127 9713
0882 2025 3260 4871 6584 8250 9862
0985 2180 3349 5085 7148 8357 9867
1016 2197 3572 5157 7233 8552 9952
1068 2261 3641 5268 7365 8660
1070 2279 3670 5272 7385 8743
1282 2281 3975 5287 7484 8784
1371 2289 4044 5431 7517 9227
1402 2328 4293 5450 7555 9314

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 479126
2nd Prize Rs.7000/- 57894
3rd Prize Rs.3500/-
13654 25865 37967 45683 51586
69696 79423 89524 94662 95350
4th Prize Rs.200/-
0897 1246 3404 4380 4510 4683 4736
4787 5444 8048
5th Prize Rs.100/-
0063 0230 0920 1328 1590 4835 5013
8036 9570 9662
6th Prize Rs.50/-
0075 1415 3602 5071 6639 7991 9042
0373 1555 3608 5162 6660 8108 9294
0429 1774 3724 5345 6667 8114 9301
0460 2121 3873 5399 6731 8153 9302
0544 2130 4089 5475 6889 8159 9498
0546 2176 4150 5517 6893 8386 9577
0632 2369 4239 5523 6959 8396 9683
0729 2416 4249 5608 7006 8431 9736
0797 2475 4423 5745 7408 8482 9817
0828 2621 4426 5915 7543 8520 9921
0884 2668 4576 6198 7566 8552
0895 2784 4621 6329 7682 8559
1046 3042 4709 6352 7689 8737
1293 3465 4986 6430 7724 8894
1411 3490 4992 6520 7741 8980

# ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

≫ తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు. పవన్‌కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బిజెపిలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బిజెపి నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో బిజెపి సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత బిజెపి నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కల్యాణ్ విషయంలో బిజెపి హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు.

# బ్రాండ్ అంబాసిడర్

≫ సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంకవద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించను న్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నా యన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టిడిపి అందించిందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి హయాంలో అనేక బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైఎస్సార్సీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టిడిపి వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు.

## వారం - వర్జ్యం

7-4-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# రేపు తిరుపతికి 'వందే భారత్'

≫ ముంబై, కన్యాకుమారి, వారణాశి, మైసూరు, కేరళ( తిరువనంతపురం),యశ్వంత్‌పూర్,బెంగుళూరు, చెన్నై, షిర్డీ,గోవా, దేశరాజధాని నగరం ఢిల్లీ ,విశాఖపట్నం ఇలా 70వరకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు రోజూ వస్తున్నాయి. యాత్రికుల రద్దీ, తిరుపతి ప్రాధాన్యతతో అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా కోట్లాదిరూపాయలు వ్యయంతో ఆధునీకరిస్తున్నారు. ఈ సమయంలో రైల్వేశాఖ విద్యుత్‌తో మరింత వేగంగా నడిచే 'వందేభారత్ రైలు'ను రేపు సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడపనుంది. ఈ తొలివందేభారత్ రైలు తిరుపతికి శనివారం మధ్యాహ్నాం చేరుకోనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తిరుపతి రైల్వేస్టేషన్ అధికారులు,గుంతకల్లు డివిజన్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ రైలు కేవలం 8గంటల వ్యవధిలోనే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రయాణం సాగించనుంది. దీనివల్ల చాలా డిమాండ్ యాత్రికుల నుంచి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వందేభారత్ తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న ప్రారంభించనున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన రాకపోకల వివరాలను వెల్లడిస్తూ న్యూ ఢిల్లీలో రైల్వే బోర్డు తాజాగా గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 08న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు ఇలా ఉన్నాయి. ఈనెల 08న శనివారం ఉదయం 11:30 సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, చర్లపల్లి 11:45/50, నల్గొండ మధ్యాహ్నం 1:05/10, మిర్యాలగూడ 01:40/45, పిడుగురాళ్ల 02-30/35, గుంటూరు 3:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 4:50/55, చీరాల 05/10/15, ఒంగోలు 05-50/55, నెల్లూరు 07:10/15, గూడూరు 07:35/40, తిరుపతికు రాత్రి 09:00 గంటలకు చేరుకుంటుంది.

**రెగ్యులర్ సర్వీసులు :**

మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు మాత్రమే తిరిగే సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రా బాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు. ఈ నెల 9నుంచి తిరిగే రెగ్యులర్ సర్వీసులను సంబం ధించిన రాకపోకల తాజా వేళల వివరాలను సైతం రైల్వే బోర్డు గురువారం సాయంత్రం జారీ చేసిన ఆదేశాలమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌వెళ్లే నెంబర్ 20702 వందేభారత్ రైలుతిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు 05:19/20, ఒంగోలు 06:29/30, గుంటూరు 07:45/50, నల్గొండ 10:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఈ నెల 10 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 6:00 గంటలకు బయల్దేరి నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:30 గంటలకు చేరుకుంటుంది.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నగదు రహిత వైద్యసాయం రూ.5లక్షలు చేయండి

## టిటిడి ఉద్యోగుల విజ్ఞప్తి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలోనే మినీ సచివాలయంగా దాదాపు 7వేల మందిపైచిలుకు ఉద్యోగులతో నడుస్తున్న ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో పలు విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నగదు రహితవైద్యసాయం పెంచాలని ఉద్యోగ సంఘాల జెఎసి పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటివరకు 3లక్షలు రూపాయలుగా ఉన్న ఈ సదుపాయాన్ని మరింతగా పెంచాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్యం సదుపాయం ఉందని, మరో కార్పొరేట్ ఆస్పత్రికి కూడా ఈ సదుపాయం వర్తింపజేయాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంగా ఇప్పటికే పలుమార్లు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలసి విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు స్వామివారి దర్శనార్థం దేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉద్యోగుల సేవలతోనే భక్తుల రద్దీ పెరిగినా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా సదుపాయాలు కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌నూ కూడా భారీ అంచనాలతో 4,411.68కోట్ల రూపాయలతో రూపొందించి ఆమోదించిన విషయం విదితమే. ఇందులో 194.10కోట్ల రూపాయలు టిటిడి ఆస్పత్రులు, వైద్యశాలలు, స్విమ్స్,బర్డ్‌కు మందుల కొనుగోళ్లు, వైద్యపరికరాలకు కేటాయించారు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన వినిపిస్తున్నారు. మూడేళ్ల క్రిందట కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారనేది బహిరంగంగా చెబుతున్నారు.

అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది ఆవేదన. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్యం బారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా టిటిడి గుర్తించింది. గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలనే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారు. ఈ విషయమై రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోగలరనే అభిప్రాయం ఉద్యోగసంఘాల్లో వ్యక్తమవుతోంది.

---



కుప్పంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

# దేశంలో మోడీ, అమిత్‌షాల రహస్య అజెండా అమలు

## ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**కుప్పం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల రహస్య అజెండాలను దేశంలో అమలు చేస్తున్నారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. గురువారం కుప్పంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు దన్నుగా నిలుస్తోందని ఆ పార్టీకి నిధులు ఇచ్చే వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలతో బిజెపి వైషమ్యాలు పెంచి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని చూస్తోందన్నారు. గతంలో లేని విధంగా తీవ్ర మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ఫాసిస్ట్ భావాలు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దేశాన్ని అదానీ లాంటి కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లో పెట్టారన్నారు. అదానీకి రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు కట్టబెట్టారన్నారు. అదానీ షెల్ కంపెనీలకు 20వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. హిడెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలు బయటపెట్టడంతో ఆయన సంపద 17లక్షల కోట్లకు పడిపోయిందన్నారు. అదానీ ఉత్తరాది కంపెనీలా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ బద్ధ సంస్థలు పనిచేయడం లేదన్నారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్లను చివరకు న్యాయ వ్యవస్థలను సైతం గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దారుణమన్నారు. రాజ్యాంగం, దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడ్తామన్నారు. ఈనెల 24వ విజయవాడలో భారీసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ప్రధాని మోడీకి మోకరిల్లిందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ వంటివి రాలేదన్నారు. సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబులతో ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ, తెదేపా, జనసేన పార్టీలతో ప్రయోజనం లేదన్నారు. రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌పై ఈ పార్టీలు కనీసం స్పందించడం లేదన్నారు. వీరికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్సీలో చేరిన నేతలను తిరిగి తాము ఆహ్వానిస్తున్నామని వైఎస్సార్సీలో బానిసలుగా ఉండవద్దని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో మైనింగ్, మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, రాజారాం, మురుగన్, ఇనాయతుల్లా, జయరాం, పళని, రంగప్ప, కేశవరాజు, ప్రమోద్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

---



# నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేడు శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబరు!

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నెంబరు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రవాణాశాఖ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ40జి అనే కొత్త రిజిస్ట్రేషన్ నంబరు ఇచ్చేందుకు వీలుగా మోటారు వాహనాల చట్టంలో సవరణ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.నూతనంగా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై ఈ సిరిస్‌తో నంబర్లకు కేటాయించనున్నారు.వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలుచేసే వాహనాలకు ఇకపై సిరీస్ నెంబర్లను కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై 40 సిరిస్‌ను ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.2018 చివరి నుంచి ప్రైవేటు వాహనాలకు రవాణా శాఖ 39 సిరీస్‌ను జారీ చేసింది. ప్రభుత్వ,ప్రైవేటు వాహనాలకు వేరు చేసేలా ఇకపై ఈ కొత్త సీరిస్‌ను తీసుకుని వచ్చారు.దీనిపై అభ్యంతరాలు సూచనలు, సలహాలను కోరుతున్నట్లు నోటిఫికేషన్‌లో రవాణాశాఖ పేర్కొంది.

# ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు శానిటరీ కార్మికుడు మృతి

**నర్సాపురం - ప్రభాతవార్త:** నూజివీడ పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న యలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటి వరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీవీఎస్‌ఎన్.మూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో బ్రిడ్జిపై నుంచి దూకిన మతిస్థిమితంలేని వ్యక్తి

**తిరుమల, ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మతిస్థిమితంలేని వ్యక్తి తిరుమలకొండపై బ్రిడ్జిపై నుండి దూకి గాయాలకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం లేపాక్షికూడలివద్ద జరిగింది. తెలంగాణ వాసిగా చెబుతున్న మహేష్ కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకువచ్చాడు. వెంకన్న దర్శనానంతరం లేపాక్షి కూడలి వద్ద వుండగా ఉన్నఫళంగా 20అడుగుల ఎత్తు బ్రిడ్జినుంచి క్రిందకు దూకేశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రత సిబ్బంది గమనించి పట్టుకునేలాపు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రత సిబ్బందికిగాయాలయ్యాయి. అశ్వనీకి తరలించారు.

---

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## చేసిన మంచిని ప్రజలకు వివరిద్దాం

## అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీనేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మాప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు.

నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్థవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు. ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామదేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగు బంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# మోక్ష సాధనకు సద్గురువులను ఆశ్రయించాలి!

## కాశీ పీఠాధిపతి దివ్యచైతన్య స్వామి



సభావేదిక మీద మాట్లాడుతున్న కాశీ రాజరాజేశ్వరి పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మానవ జన్మ మహోన్నతమైనదని ఈ జన్మలో ప్రతిక్షణం మోక్షసాధనకు సత్‌గురువుల సత్సంగమం కోసం పరితపించాలని కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు పిలుపు నిచ్చారు. ఇక్కడి శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన, 110వ జన్మదినోత్సవం, ఆశ్రమ 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ ఏర్పాట్లను ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరుగుతున్నాయి. గురువారం ఆశ్రమ ఆవరణలోని జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమాధిపతులు, పీఠాధిపతుల సత్సంగమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సామాజిక విలువలు నశిస్తున్నాయన్నారు.దీనికి కారణం మనలో ధార్మికత లోపించటమే అన్నారు. మానవుడు తన జన్మరహస్యాన్ని తెలుసుకోలేక ఉదయం లేచి నప్పటి నుంచి నిద్రించే వరకు 'సంపాదన సంపాదన, సంపాదనం'టూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారని దాంతో తనను భగవంతుడు ఎందుకు పుట్టించాడనే సత్యాన్ని మరచి పోతున్నారన్నారు. మానవుల్లో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తిని తట్టిలేపటానికే ఇలాంటి సాధుసమ్మేళనాలు, సత్సంగమ సభలు ఉపయోగపడతాయని వివరించారు.

**జీవితంలో సగంనిద్రకు సరిపోతుంది: దివ్యచైతన్య**

శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు, సభల్లోభాగంగా గురువారం ఉదయం సభా కార్యక్రమాల్లో భాగంగా కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు హిందీలో తన అనర్గళ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మానవ జీవితం గురించి వివరిస్తూ మానవ జన్మ వందేళ్ల సుదీర్ఘమైనదని భావిస్తామన్నారు.కానీ జీవితంలో మానవుడు సగ భాగం నిదురకే సరిపోతుందన్నారు. గతంలో కేవలం రాత్రి వేళల్లోనే నిద్రించే వారని ప్రస్తుతం పగలు రేయి కూడా నిద్రపోతూ తమ జీవితరహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఇది తెలియజేసేందుకు ఇలాంటి సనాతన సభలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. బాల్యం వృద్ధాప్యంకు 25శాతం సరిపోతుందన్నారు. మిగిలిన 25శాతం కాలంలో మనం ఎంత కాలం జీవిస్తామో తెలియదు కానీ ఇహపర సుఖాల కోసం మనం పడే తాపత్రయం అంతా ఇంతా కాదన్నారు. మన జీవితానికే కాకుండా మరో ఐదారు తరాల కోసం సంపాదనలో పరుగులు తీస్తూ ఉన్నామన్నారు. గాలి బుడగ లాంటి జీవితం సత్యాన్ని మానవుడు గ్రహించేటట్లు చేసేది గురువు అన్నారు. ఆ గురు బోధనల కోసం ఆశ్రమాలను ఆశ్రయించకతప్పదన్నారు.ప్రతి క్షణాన్ని మోక్ష సాధన కోసం పరితపించాలని పరుగులు తీయాలన్నారు.భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి మహోన్నత మైనదని వివరించారు. ఆశ్రమాలు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలని అక్కడ గురువు బోధనలతో మోక్షసాధనకు ప్రయత్నించాలని కాశీ మఠాధిపతి వివరించారు.ఈ సభలో స్వాముల హిందీ ప్రసంగాలను వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి తెలుగులో అనువదించారు. సభలో కాశి గంగామహల్ పీఠాధిపతి దేవానందగిరి స్వామి, కొక్కర చేడు శ్రీశంకరానందగిరి గురు సేవారశమాధిపతి గురుచరనానందగిరి స్వామిని, తదితరులు పాల్గొని తమ ప్రసంగాలను అందించారు.

---



# రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబందించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయులు వ్యయపరిచినట్లు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు.

ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయ లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్‌ఏజెన్సీగా పనిచేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురోందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్ల ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 36వేలమంది భక్తులకు తుంబురుతీర్థం పుణ్యస్నానాలు

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి పర్వదినం గురువారం మధ్యాహ్నం వరకు కలియుగవైకుంఠం ఏడుకొండల్లోని తుంబురు తీర్థంలో 36వేలమంది భక్తులు పుణ్యస్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండురోజులు పాటు తుంబురుతీర్థానికి అనుమతించి భక్తులకు సకలసౌకర్యాలు కల్పించారు. భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ అందించారు. తిరుమల పోలీసు, టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు చక్కటి సేవలందించడంతో ప్రశాంతంగా పుణ్యస్నానాలా చరించారు.

# ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి ప్రాంత రైతులు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి (సీజెఐ) ధర్మాసనం ఎదుట న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ప్రత్యేకంగా కోర్టులో ప్రస్తావించారు.ఈ పిటిషన్‌పై ఈ నెల14వ తేదిన విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది.ఈ నెల 10న ఈ పిటిషన్‌పై విచారణకు తీసుకోవాలని రైతుల తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయమూర్తిని అభ్యర్థించారు. అందుకే పిటిషన్‌ను ఈ నెల 14న విచారణకు తీసుకుంటామని చెప్పారు. అమరావతి రైతులు ఇప్పటికే ఆర్-5 జోన్‌పై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. అంతకు ముందు పెండింగ్‌లో వున్న కేసు లకు ఈ పిటిషన్ జతపర్చాలని రిజిస్ట్రీ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఓపై మధ్యాంతర ఉత్తర్వులు ఇవ్వలేమని వెల్లడించింది.

రాష్ట్రంలో ఏ ప్రాంతానికిచెందిన పేదలకైనా రాజధాని అమరావతి లోని 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దీనిపైహైకోర్టులో రైతులు ఫిల్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులను కోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వం చేపట్టే కార్యక్ర మాలపై తరచు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరి కాదనేరీతిలో వ్యాఖ్యానించింది. అంతే కాకుండా రాజధానిలో ఇళ్లస్థలాలు ఇంకా కేటాయిం చకుండా ఎందుకు ఫిల్ వేసారని ప్రశ్నించింది.ఈ క్రమంలో రాజధాని రైతులు సుప్రీం కోర్టులో ఫిల్ దాఖలు చేసారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III

Dt: 06.04.2023

No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs

Downloading Starting Date: 07.04.2023

Tender Closing Date: 21.04.2023

Further Details at http://tender.apeprocurement.gov.in

O/o EE-III(WS) Cell No.81878 97599

For Commissioner

వార్త

ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!


కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హాలిపాప్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణిలలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులె వరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు



### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

**ఇది చాలా** దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్లు లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమై నశిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నండూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

**ఎమ్మెల్యేల్లో** నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజు రోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

**భారత్** పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహోన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

**వైకాపా** విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చనో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కామార్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనా పరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాండూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతో పాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బతినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహహింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతి వాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశాక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం అకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బేయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్‌ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్‌ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలను కుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తొలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్ బేస్‌డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్స చేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్య్ర పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకు పడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పలేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్య్రసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్య్ర సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్య్ర పోరాటానికి సారథ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారథ్యం వహించారు. స్వాతంత్య్రానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాంతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్య్ర సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్య్ర వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్య్ర సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్య్రానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారథ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్య్రానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 6:** అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా-దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రిక్తతలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉత్తరకొరియా స్పందించింది. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు, కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యుఎస్, దక్షిణ కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు. ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా ఉండనుందో చాటచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా గతంలో వెల్లడించింది.



## మంత్రిని బలి తీసుకున్న కరోనా

**జార్ఖండ్, ఏప్రిల్ 6:** జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ మెహతో కన్నుమూశారు అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న 56యేళ్ల మెహతో గురువారం ఉదయం మరణించారు. నవంబరు 2020లో కొవిడ్ బారినపడిన తర్వాత జగన్నాథ్ మెహతో ఊపిరితిత్తుల మార్పిడి చేయించుకున్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నాయకుడి మరణాన్ని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ధృవీకరించారు. ఇది కోలుకోలేని నష్టం. మా టైగర్ జగన్నాథ్ దా ఇక లేరు. ఈ రోజు జార్ఖండ్ ఒక గొప్ప ఉదమ్యకారుడిని, పోరాట యోధుడిని, కష్టపడి పనిచేసే ప్రజాదరణ కలిగిన నాయకుడిని కోల్పోయింది. జగన్నాథ్ మెహతో చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చనిపోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, ఈ కష్ట సమయాన్ని భరించే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా గిరిడిహ్‌లోఇన డుమ్రీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన మెహతో గత నెలలో రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో అనారోగ్యం పాలవడంతో ఆయనను వెంటనే విమానంలో చెన్నైకి తరలించిన విషయం విదితమే.

## కోపంలో మొబైల్‌ఫోన్ మింగేసిన యువతి

**భోపాల్, ఏప్రిల్ 6:** ఇంట్లో పిల్లలు అలగడం, కోపడడం మనం చూస్తూనే ఉంటాం. ఈ క్రమంలో చిన్నారులు తొందరపడి ఏది పడితే అది చేస్తూ ఉంటారు. కొందరు తమను తామే గాయపరుచుకుంటే, ఇంకొందరు ఇతరులకు గాయం చేస్తుంటారు. ఏదేమైనా ఆ తర్వాత పరిణామాలను మాత్రం వాళ్లు ఊహించరు. సరిగ్గా ఈ తరహా ఘటనే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. సోదరుడిపై కోపంతో ఓ యువతి ఏకంగా ఫోన్ మొత్తాన్ని మింగేసింది. వివరాల్లోకి వెళితే, మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో 18 యేళ్ల యువతి తన సోదరుడితో చైనా మొబైల్ ఫోన్ విషయంలో గొడవ మొదలైంది. వీరిద్దరి మధ్య మొదలైన ఈ సమస్యకు ఎంతసేపటికి పరిష్కారం లభించలేదు. దీంతో ఆ యువతికి పట్టరని కోపం వచ్చింది. ఆవేశంలో గొడవకు కారణమైన ఫోన్‌ను తీసుకుని ఆ యువతి అమాంతం మింగేసింది. కోపంతో సెల్‌ఫోన్ మింగిన వెంటనే ఆమెకు విపరీతమైన కడుపునొప్పి, నిరంతరం వాంతులు అవుతూ ఉన్నాయి. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను గ్వాలియర్స్‌లోని జయరోగ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అల్ట్రాసౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి యువతి కడుపులో మొబైల్ ఫోన్ ఉందని తేల్చారు. ఆ తర్వాత వైద్యుల బృందం ఆపరేషన్ చేసి ఆమె కడుపులో ఉన్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా బయటకు తీశారు. వైద్యులు దాదాపు రెండు గంటల పాటు ఎమర్జెన్సీ సర్జరీ చేసి యువతి కడుపులోంచి మొబైల్‌ను బయటకు తీశారు. ప్రస్తుతం ఆమె నిలకడగా ఉందని జయరోగ్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదిలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలుపడుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు. 31 దేశాలవరకు ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్టు, ఎస్టోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదిలీకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 68.45 కోట్లకు పెరిగిన బాధితులు- 68.35 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. గురువారం నాటికి మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 68.45 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.35 లక్షలమంది చనిపోయారు. మరో 39,780 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.23 లక్షలమరణాలు సంభవించాయి. మరో 7038 కేసుల పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లవరకూ నమోదుకాగా మరో 27.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,31,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,647 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్ప దేశాల్లో 1.40 కోట్లకుపైగా నమోదుకాగా 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,725 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆయా దేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## హైకోర్టు జోక్యంతో ఇల్తిజాముఫ్తీకి పాస్‌పోర్టు జారీ



**శ్రీనగర్, ఏప్రిల్ 6:** జమ్ముకాశ్మీర్ నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఎట్టకేలకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన పాస్‌పోర్టు సాధించుకుంది. విదేశాల్లో ఆమె ఉన్నత చదువులు చదువుకునేందుకు దరఖాస్తుచేసుకుంటే సిఐడి అధికారులు ఆమెకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినట్లు ఆమె ఆరోపించారు. 35 ఏళ్ల ఇల్తిజా జమ్ముకాశ్మీర్ హైకోర్టును ఆశ్రయించారు. ఉన్నతచదువులకోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని, అందుకు అనుగుణంగా తన ప్రనయాణ పత్రాలకు అవసరమైన క్లియరెన్సులు ఇవ్వకుండా జాప్యంచేస్తున్నారని ఆమె తెలిపారు. తన పాస్‌పోర్టు జనవరి రెండవ తేదీ కాలం తీరిందని, కొత్త పాస్‌పోర్టుకు ముందుగానే దరఖాస్తుచేసానని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, అదనపు సొలిసిటర్‌జనరల్‌ఇల్తిజాలకు లేఖరాస్తూ ఇల్తిజా ఉన్నత చదవులకు పాస్‌పోర్టు జారీచేసామని, ఏప్రిల్ ఐదవ తేదీనుంచి 2025 ఏప్రిల్ నాల్గవ తేదీవరకూ చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. స్పెషల్ డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్ సిఐడి విభాగం అధికారులు ఆమెకు పాస్‌పోర్టు జారీకి సుముఖంగా లేరని అందువల్లనే జాప్యంజరిగిందన్నారు. పాస్‌పోర్టు అధికారి దవీందర్‌కుమార్ ఒక సమగ్రనివేదికను సిఐడినుంచి కోరితే వారు ఇవ్వలేదని, ముందుగా ఇచ్చిన నివేదికనే ఇచ్చారని పాస్‌పోర్టు అధికారులు తెలిపారు. యుఎఇలో మాస్టర్స్ డిగ్రీచేసేందుకు వెళుతున్న ఇల్తిజాకు ఇపుడు పాస్‌పోర్టు జారీ అయిందని కుమార్ కోర్టుకుసైతం తెలిపారు. సిఐడి ఇచ్చిన ముందు నివేదిక పూర్తిగా అవాస్తవాలతో కూడి ఉందని, నా హక్కులను హరించివేస్తున్నారని, ప్రతికూల నివేదికలు ఇచ్చి నాకు పాస్‌పోర్టు రాకుండా అడ్డుకున్నారని ఇల్తిజా ఆరోపించారు. గడచిన ఏడాది మార్చిలో కూడా మెహబూబా ముఫ్తీ పాస్‌పోర్టు కాలపరిమితి తీరింది. ఆమె 80 ఏళ్ల తల్లి గుల్షన్ నజీర్‌కు కూడా పాస్‌పోర్టు జారీకి సిఐడి నివేదిక ప్రతికూలంగా ఇచ్చింది. మెహబూబా దరఖాస్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. అయితే ఆమె తల్లికి మాత్రం ప్రయాణపత్రాలను మంజూరుచేసారు. అదికూడా హైకోర్టు ఆదేశాలతోనే జరిగిందని ఇల్తిజా చెప్పుకొచ్చారు.

# నియంతృత్వంవైపు నడిపిస్తున్న ప్రధాని మోడీ ధోరణులు



## విపక్షాల ఐక్యత సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మోడీ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత బడ్జెట్ సమావేశాలు అర్థవంతమైన చర్చలులేకుండా అర్థాంతరంగా ఏకపక్షంగా ముగించారని, ఇదే వైఖరిని అధికారపక్షం కొనసాగిస్తే దేశం నియంతృత్వంవు వెళుతుందని 19 ప్రతిపక్ష పార్టీలనాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్, టిఎంసి, బిఆర్ఎస్, సమాజ్‌వాదిపార్టీలతోసహా మొత్తం 19 పార్టీలు గురువారం ఢిల్లీలో మీడియా సమావేశం ర్వహించారు. పార్లమెంటునుంచి విజయ్‌చౌక్‌వరకూ పాదయాత్రను నిర్వహించారు. తర్వాత కనిస్టట్యూషన్ క్లబ్‌లో మీడియాతోమాట్లాడారు. కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర నాయకులు విపక్ష పార్టీల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించారు. ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌ను పక్కదోవ పట్టించేందుకే మోడీప్రభుత్వం విపక్షాలపై సాకులు రుద్దుతోందని, సభకు అంత రాయం కలిగిస్తున్నట్లు చెప్పు కొస్తోందని ఆ రో వి ంచారు. టిఎంసి, బిఆర్ ఎస్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాది పార్టీలు ఈసారి ఒకేవేదికపైకి వచ్చాయి. అంతకుముందు జరిగిన సందర్భాల్లో ఈపార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయలేదు ఇపుడు ఆదాని వ్యవహారంలో ప్రభు త్వం అను సరిస్తు నన తాత్సా రవైఖరికి నిరసన గానే 19 పార్టీలు ఒకేతాటిపైకి వచ్చినట్లు సీనియర్‌నేతలు వెల్లడించారు. 50 లక్షలకోట్ల బడ్జెట్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఆమోదించారని, నిరంతరం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగాపెట్టుకున్న బిజెపినేతలకు కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఆసక్తిలేదన్నారు. ఎప్పుడు నోటీసు ఇచ్చినా విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించడంలేదని, తన 52ఏళ్ల ప్రజాజీవితంలో మొదటిసారి వింత అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనలు గతంలో ఎప్పుడే జరగలేదని మోడీ హయాంలోనే జరుగుతోందన్నారు. భారత్‌జోడో యాత్ర తర్వాత బిజెపి రాహుల్ గాంధీ అంటేనే భయపడుతోందని తమిలనాడునేత టిఆర్‌బాలు విమర్శించారు. మొట్టమొదటిసారి అధికారపక్ష సభ్యులు సభను కొన సాగనీయకుండా అడ్డుకోవడంజరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి కేశవరావు మాట్లాడుతూ పార్టీలకు విధివిదానాలు వేరుగా ఉంటాయని అయితే అవన్నీ కలిసి ఒకేవేదికపైకి వచ్చాయని, మమ్మల్ని వేరుచేయాలన్న ప్రయత్నాలు అన్నీ బెడిసికొట్టాయని, ఇపుడు అన్ని విపక్ష పార్టీలు పటిష్టవేదికగా మారాయని అన్నారు. రేపు ఏంజరుగుతుందన్నది మాకు వదిలేయండి ఎంత సమిష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కొంటారో మీరే చూస్తారు అని ప్రకటించారు. 18నుంచి 19 పార్టీలు ఆదాని అంశాన్ని లేవనెత్తాయని, రెండున్నరేళ్లలోనే 12 లక్షలకోట్లకు ఎలా ఎదిగిందని వారు సమాధానం ఇవ్వాలన ఇపట్టుబట్టారు. జెపిసి దర్యాప్తు జరిపించాల్సిందేనని పేర్కొన్నారు. ఆదాని అంశంలో ప్రభుత్వం కుంటిసాకులు చెపుతోందని, ఆదానికి మోడీకి ఏదో రహస్యం దాగి ఉందని ఖర్గే అన్నారు. ఎప్పుడు పార్లమెంటులో ఆదాని అంశం లేవనెత్తినా రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలంటే బిజెపి సభ్యులు ముందుకువచ్చారని గుర్తుచేసారు. జెపిసి దర్యాప్తునకు ఆదేశిస్తే విపక్షపార్టీల ఎంపిలకు అందుకు సంబంధించిన పత్రాలు చూసేందుకు వీలవుతుందన్నారు. రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన అన్ని పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదాని అంశంపైనా, కులగణన చేపట్టాలన్న డిమాండ్లతో ప్రనతిపక్షాలు ముందుకు వెళతాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల అధ్యక్షులతో చర్చలుజరిపి నిర్ణయిస్తామని, ముందు కులగణన మా అజెండాలో కీలకమని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, ఐయుఎంఎల్, జెడియు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5328, మృతి 6 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,39,054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5328 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,39,054 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,82,538 మంది కోలుకోగా 25,587 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,870కి చేరగా, 79,94,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,451మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,42,466కి చేరింది. అందులో 67,62,594మంది కోలుకున్నారు. 71,643మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,661కి చేరింది. అందులో 40,36,856 మంది కోలుకున్నారు. 40,328మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,744కి చేరింది. అందులో 35,58,478 మంది కోలుకున్నారు.

# బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు

### ఒక్క కుటుంబంకోసం కాదు దేశం కోసం పనిచేస్తా

### పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతాపార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఎ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారం అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహాటిస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యాసభ పదవీకాలం పూర్తికావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లాడుతూ తన రాజకీయ కెరీర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉప యోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు. పార్టీకి సంబంధించిన అన్నివిభాగాల పదవులనుంచి వైదొలుగుతున్నట్లు సోషల్‌మీడియాలో చెప్పిన ఆంటోని ఇపుడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ పట్ల అపారమైన గౌరవాభిమానాలున్నాయని, అయితే ఆయన చుట్టూ ఉన్న నాయకులతో ఎప్పటికైనా ముప్పు ఉంటుందన్నారు. కేరళ యూనిట్ కాంగ్రెస్ తనను పక్కనపెడుతోందని, 2017లో పార్టీలో చేరినప్పటినుంచి కేరళ కాంగ్రెస్ యూనిట్ తనను పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర నాయకత్వానికి తనపై సైబర్ విమర్శలు చేస్తున్నట్లు ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదన్నారు. అందువల్లనే నేను పార్టీలోచేరి తప్పుచేసినట్లు భావించానని అన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో శశిథరూర్‌కే మద్దతిచ్చానని అన్నారు. చంఎచాలు, సైకోఫంతలు కొందరితోనే పనిచేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని విమర్శలుచేసారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీనుంచి వెల్లువలా నేతలు బయటికిపోతున్నా టాప్ నాయకత్వం గమనించడంలేదని అన్నారు. అనేకమంది సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఎంతో నైపుణ్యం ఉన్న యువత కూడా పార్టీని వీడుతున్నారని అయినా హైకమాండ్‌కు ఈవలసలు చేరడంలేదన్నారు.

## ఆక్స్‌ఫామ్ స్వచ్ఛంద సంస్థపై సిబిఐ దర్యాప్తునకు సిఫారసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రపంచస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌జిఒ సంస్థ ఆక్స్‌ఫామ్ భారతీయ యూనిట్ విదేశీ నిధుల క్రమబద్ధీకరణ చట్టం నిబంధనలు ఉల్లంఘించిందని కేంద్ర హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఆక్‌సఫామ్ ఇండియా తన విదేశాలనుంచి వచ్చిన నిధులను విభిన్న సంస్థలకు బదలాయించిందని, ఇతర ఎన్‌జిఒలకు సైతం పంపిణీచేసిందని, ఎఫ్‌సిఆర్ఎ కింద రిజిష్టరు అయినా కూడా ఇలాంటి బదలీఉ జరక్కూడదని ఇందుకు సంబంధించి చట్టసవరణ జరిగిందని హోంశాఖ వెల్లడిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి 2020 సెప్టెంబరు 29న సవరణలు జరిగాయని, ఇవన్నీ అమలుకు వచ్చిన తర్వాతనే ఆక్స్‌ఫామ్ విదేశీ నిధులను పలుసంస్థలకు బదలాయించిందని హోంశాఖ అనుమానించింది. ఆక్స్‌ఫామ్‌కు వచ్చిననిధులను చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంచేసుకుని ఇతర రిజిస్టరు అయిన సంస్థలకు బదలాయించిందని, లాభదాయక సంప్రదింపుల మార్గంలో ఈ నిధుల బదలాయింపు కొనసాగిందన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో సామాజిక కార్యకలాపాలకు రిజిస్టరు అయింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మేధావుల కేంద్రం పోలిసీ రీసెర్చ్ సెంటర్‌కు నిధులు బదలాయించింది. తన అనుబంధ విభాగాలు, కమిషన్ ఫోరమ్‌లోపనిచేస్తున్న సభ్యుల ద్వారా పంపిణీచేసిందని అంచనా. ఆక్స్‌ఫామ్ ఇండియా టిడిఎస్ గణాంకాలు చూస్తుంటే 12,71,188 రూపాయలు సిపిఆర్‌కు 2019:20లో చెల్లించినట్లు రిటర్నుల్లో చూపించింది. ఆక్స్‌ఫామ్ ఇండియాకు రూ.1.50 కోట్ల విదేశీ నిధులు తన విదేశీ నిధుల ఖాతాకు రాబట్టింది. అయితే ఎఫ్‌సిఆర్ఎ ఖాతాకు రావాల్సిన నిధులు నేరుగా విదేశీ ఖాతాలో జమచేసుకుందని హోంశాఖపరిశీలనలో తేలింది. తద్వారా ఎఫ్‌సిఆర్ఎ నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. గతనెల 20వ తేదీ హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందిర్, మరో ఎన్‌జిఒ వ్యవస్థాపకుడు అమన్ బిరాదరిలపై దర్యాప్తునకు ఆదేశించింది. గత ఏడాది జనవరి 22వ తేదీ ఆక్స్‌ఫామ్ లైసెన్సును సస్పెండ్‌చేసింది. దీనితో హోంశాఖవద్ద సంస్థ రివిజన్‌పిటిషన్ దాఖలుచేసింది. చట్టాలను ఉల్లంఘించిందని మార్చి ఒకట వతేదీ ఆరునెలలపాటు సస్పెండ్‌చేసింది. విదేశీ విరాళాలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలన్నీ కూడా విధిగా హోంశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆదివాసిలు, దళితులు, ముస్లింలు, అసంఘటిత రంగ కార్మికులు, మహిలలు, బాలికల రక్షణకోసం పనిచేస్తున్నామని, హింసలేని జీవితాలు కొనసాగించేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆక్స్‌ఫామ్ ప్రకటించింది. 2018నుంచి 2022 మధ్యకాలంలో 1827 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దుచేసినట్లు తేల్చింది. 2023 మార్చి 10వ తేదీన మరో 16,383 సంస్థల లైసెన్సులు రద్దుచేసింది. అంతేకాకుండా 44,549 కోట్ల విదేశీ నిధులు ఇప్పటివరకూ భారతీయ ఎన్‌జిఒలు గడచిన మూడేళ్లలోనే సాధించుకోగలిగాయి. 2019:20లో 16,306.04 కోట్లు, 2020:21లో 17,058.64 కోట్లు, 2021:22లో 22,085 కోట్లు విరాళాలు సేకరించినట్లు రాజ్యసభకు హోంశాఖ గతనెలలోనే నివేదిక ఇచ్చింది. ఆదాయపుపనన్నుశాఖ సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియాలపై ఇప్పటికే సర్వేలునిర్వహించింది.



## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు

### షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను 12 నిమిషాల్లోనే ఆమోదిస్తారా!: ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల గురించి చాలా మాట్లాడుతుందే తప్పా. పాటించదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పార్లమెంటు హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నిర్వహించినో తిరంగా మార్' అనంతరం మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు. బడ్జెట్ సెషన్‌ను సాఫీగా నడవనీయకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే 12 నిమిషాల్లోనే రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. పైగా ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని ఆరోపించింది అని బిజెపి ప్రభుత్వంపై ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీ ప్రతినిధులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52యేళ్ల ప్రజాజీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. అదానీ వ్యవహారంలో సంయుక్త పార్లమెంటరీ సంఘం విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీని వెనుక ఏదో మతలబు దాగుందని, అందుకే జెపిసి విచారణకు అంగీకరించడం లేదని ఆరోపించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ రెండో జాబితా

### ఖర్గే కుమారుడుసహా 42 మందికి టికెట్లు

**బెంగళూర్, ఏప్రిల్ 6:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 42మంది అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ గురువారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 124 నియోజకవర్గాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రెండో జాబితాలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నలుగురికి టికెట్లు కేటాయించింది. వారిలో ముగ్గురు బిజెపి నుంచి, ఒకరు జెడిఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారమే రెండో జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకరోజు ఆలస్యమైందని చెబుతున్నారు. ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య వర్గాల మధ్య పోరు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తమకు అనుకూలురైనవారికి టికెట్లు ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపికి రాజీనామా చేసి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బాబూరావు చించన్‌సూర్‌కు గురుమిత్కల్ స్థానం టికెట్ ఇచ్చారు. బేలూర్ నుంచి బి.శివరామ్‌కు, మాండ్య నుంచి రవికుమార్‌కు, ఉడుపి నుంచి ప్రసాద్‌రాజ్ కచన్‌కు, తుముకూర్ సిటీ నుంచి ఇక్బాల్ అహ్మద్‌లకు టికెట్లు కేటాయించారు. మాజీ సిఎం సిద్ధరామయ్యకు వరుణ, డికె శివకుమార్‌కు కనకపుర, మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గేకు చితాపూర్(ఎస్‌సి రిజర్వ్‌డ్) స్థానం కేటాయించారు. బిజెపికి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరిన పుట్టన్నకు రాజాజీనగర్ టికెట్ కేటాయించారు.

# ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**పుత్తూరురూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రతి పేదవారు మెరుగైన వైద్యం కొరకు వారి ముంగిట అమలవుతున్న ఫ్యామిలీ డా. విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. పుత్తూరు మండలం తడుకు గ్రామం రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే మహోన్నత లక్ష్యంతో పేదవారికి కూడా ఆధునిక వైద్యం ఉచితంగా అందించాలని ఫ్యామిల డాక్టర్ విధానాన్ని గత అక్టోబర్ 21న ముఖ్యమంత్రిచే


104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్

ప్రారంభించబడిందని, ప్రయోగాత్మకంగా అమలు చేయబడుతున్న వైద్య సేవలు ప్రజల ముంగిటకు మన రాష్ట్ర ప్రభుత్వం 104 వాహనాల ద్వారా అందిస్తున్నదని నేడు ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే మహోన్నత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా పల్నాడు జిల్లా చిలకలూరుపేట మండలం, లింగం గుంట్ల గ్రామం నుంచి పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యేలా లాంఛనంగా ప్రారంభించారు. పుత్తూరు మండలం తడుకు గ్రామం నుంచి ఉప ముఖ్యమంత్రి, ఇన్‌చార్జి మంత్రి కె.నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డితో కలసి ప్రారంభించి జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నారాయణస్వామి మాట్లాడుతూ డాక్టర్, నర్సులు అంటే వారు దేవుళ్లు, దేవతలతో సమానమని అన్నారు. విద్యా, వైద్యం అభివృద్ధి చేస్తే విద్య ద్వారా మెరుగైన జీవితం ఉంటుందని నమ్మిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలోనే ఎక్కడా లేనటువంటి ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే మహోన్నత కార్యక్రమం నేడు ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా చిలకలూరుపేట మండలం, లింగం గుంట్ల గ్రామం నుంచి లాంఛనంగా ప్రారంభించబడి జిల్లాలోపూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోనే వైద్యం అందుబాటులో ఉండేలా ప్రతి 2 వేల మందికి వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో ప్రజల గడప వద్దకే వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్‌కాన్సెప్ట్ ద్వారా జిల్లాలోని 439 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలోని సచివాలయాలను కవర్ అయ్యేలా ప్రతి సచివాలయ పరిధిలో నెలకు రెండు సార్లు 104 వాహనాలు పర్యటించి వైద్య సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి, జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభిస్తూ గౌరవ ఉప ముఖ్యమంత్రి బీపీ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీహరి, డీసీహెచ్ఎస్ ప్రభావతి, తహసీల్దార్ రోశయ్య, ఎంపీడీవో ఇందిర, ఎంపీపీ మునివేలు, సర్పంచ్ వెంకటేష్, డా. హనుమంతరావు, చైతన్య, హేమభూషన్, ప్రవీణ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు పంచడానికి మీకేం హక్కుంది?

## - ప్రభుత్వానికి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సూటి ప్రశ్న


శెట్టిపల్లి భూముల వద్దకు ర్యాలీగా వెలుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తిరుపతి అర్బన్,శెట్టిపల్లికి చెందిన రైతులు,నిరుపేదల యొక్క భూములను మీ అబ్బ సొత్తులా భావించి లబ్ధిదారులకు పంచడానికి మీకేం హక్కుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ సూటిగా ప్రశ్నించారు.గురువారం శెట్టిపల్లి గ్రామ పంచాయితీ భూ బాధితుల భూములను ఆయన స్వయంగా తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా భూ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయన వెంట నడిచి సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ..రెవిన్యూ అధికారులు,పోలీసులు లబ్ధిదారులకు సహాయపడకుండా,బినామీ దారులకు వత్తాసు పలుకుతూ కోట్లాది రూపాయలు దోచుకోవడానికి పేదవాడి నోట్లో మట్టికొడుతూ,వారి రక్త మాంసాలను భక్షిస్తున్నారని ధ్వజమెత్తారు.గతంలో అప్పటి సిఎం చంద్రబాబునాయుడు ల్యాండ్ పూలింగ్ పేరుతో 500 ఎకరాలు ప్రజా అవసరాల కోసం తీసుకుని,వాటిని సక్రమంగా వినియోగించకుండా ఆయన అధికారం నుండి తప్పుకున్నారు.అప్పుడు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి శెట్టిపల్లికి వచ్చి తాము అధికారంలోకి రాగానే..మీ భూముల్ని మీకు అప్పగిస్తామని మాటిచ్చి, నేడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మడమ తిప్పిన జగన్‌మోహన్‌రెడ్డిగా నిలిచారని మండిపడ్డారు.ఇక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యేల వాటా పంపకాలలో తేడాల వల్ల నిరుపేద భూహక్కుదారులు నిలువునా మోసపోతున్నారని విమర్శించారు.పేదల భూములను ఎమ్మెల్యేలు వాటాలేసుకుని పంచుకోవడానికి అదేం వారి అబ్బ సొత్తా అంటూ నిలదీశారు.ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకుంటారని,నిర్మించుకున్న ఇళ్లకు మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.పేదల భూములను బలవంతంగా లాక్కుని వారికి న్యాయం చేయకుండా కాలయాపన చేయడం జగన్‌రెడ్డికి తగదని,తక్షణం సమస్యను పరిష్కరించి ఎవరి స్థలాల్లో వారు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలన్నారు. అలా జరగని పక్షంలో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో తామే దగ్గరుండి పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని నారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు,నాయకులు మురళి,పెంచలయ్య,రాధాకృష్ణ,విశ్వనాథ్,ఎన్‌డి.రవి,కవై.రాజా,సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# తొత్తరమూడిలో భూవివాదం

## - రెండు వర్గాలు మధ్య ఘర్షణ

## - గాయాలు పాలైన వారిని కిమ్స్‌కు తరలింపు

**అయనవిల్లి, ఏప్రిల్ 06,(ప్రభాతవార్త):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామంలో గురువారం జరిగిన భూతగాదాలో ఇరువర్గాల మధ్య ఫ్యాక్షన్ తరహా ఘర్షణ చోటుచేసుకుంది. కౌలుదారునికి, భూయజమానికి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. కళ్ళల్లో కారం కొట్టి కర్రలతో ఇరువర్గాలు దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో అమలాపురంలో కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దాడుల్లో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్సై ఎస్.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేద్కర్ కోనసీమ జిల్లా బోడసుకుర్రుకు చెందిన కలిగినేడి చంద్రశేఖర్, మేకల ఈశ్వరరావుకు సంబంధించిన కొబ్బరి తోట తొత్తరమూడి గ్రామంలో ఉంది. ఈ నేపథ్యంలో వారికి సంబంధించిన భూమిలో సోమవారం పనులు చేసుకునేందుకు నిమగ్నమై ఉండగా తొత్తరమూడి గ్రామానికి చెందిన మద్దాల సుబ్బారావు తన అనుచరులతో వారిపై దౌర్జన్యానికి దిగడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. ఈ దశలోనే సుబ్బారావు అనుచరులు మరో వర్గంపై మారణాయుధాలతో దాడి చేయడంతో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇరువురు బోడసుకుర్రుకు చెందిన వారు కాగా మరో నలుగురు కాకినాడకు చెందిన వారని తెలిపారు. గాయాలపాలైన ఆరుగురిలో ఇరువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిపారు.



# దళిత యువకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి అంబేద్కర్‌ను అవమానించిన దోషులను శిక్షించాలి

## దళిత ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 06, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం, గోపాలపురం ప్రైవేట్ కాపీ హోటల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రం ఉన్న పేపర్ ప్లేట్లను టిఫిన్ తినే



ఎంగిలి ప్లేట్లుగా ఉపయోగించిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంబేద్కర్ చిత్రంతో ఉన్న ప్లేట్లు ఎందుకు ఉపయోగిస్తున్నారని హోటల్ దగ్గరికి వెళ్లి ప్రశ్నించినందుకు దళిత యువకులపై దేశద్రోహం నేరం కింద పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లను ఉపయోగించిన హోటల్ యాజమాన్యాన్ని గాని, ప్లేట్లు తయారు చేసిన వారిని గాని అరెస్టు చేయకుండా ప్రశ్నించిన దళిత యువకులపై కేసులు నమోదు చేయడంపై బాధితులు రాష్ట్ర ఎస్సీ కమీషన్‌ను ఆశ్రయించారు. దాంతో విచారణ అధికారిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ గురువారం అమలాపురం సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో విచారణ చేపట్టారు. 18 మంది బాధితులను, పేపర్ ప్లేట్లు ఉపయోగించిన హోటల్ యజమానిని విచారించి వారి నుండి స్టేట్మెంట్ తీసుకున్నారు. విచారణ జరుగుతున్న ప్రాంతానికి దళిత ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లు ఉపయోగించిన, తయారు చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నించిన దళిత యువకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం హర్షవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు మాట్లాడారు. గోపాలపురం సంఘటనలో బాధితులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన దోషులపై కేసు నమోదు చేయకుండా ప్రశ్నించిన వారిపై దేశద్రోహం లాంటి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులను అణచివేసే కుట్ర చేస్తుందని, దానికి ఉదాహరణ గోపాలపురం లాంటి ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గోపాలపురం దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు రేవు తిరుపతిరావు, బొంతు రమణ, గెల్లా రాజేంద్ర, కోనాల అంబేద్కర్, గెడ్డం శ్రీనివాస్, నల్లమిల్లి ఉప సర్పంచ విప్పర్తి రమణ,గెద్దాడ బుద్ధరాజ్, మెండి డేవిడ్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా బాధ్యతలు చేపట్టిన ధనుంజయులు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా ఆర్.ధనుంజయులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి మెట్రో రైల్వే జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పై వెళ్లడంతో, ఆయన స్థానంలో 1988వ బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ ఐఆర్‌టిఎస్ అధికారి ధనుంజయులను నియమిస్తూ రైల్వే శాఖ పంపిన ప్రతిపాదనను రాష్ట్రపత్రి ద్రౌపది ముర్మ ఆమోదించడంతో, ఈ మేరకు రైల్వే శాఖ ధనుంజయులును దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 1988వ బ్యాచ్‌కు చెందిన డైరెక్టర్ భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్ అధికారి అయిన ఆయన, నాటి ఉమ్మడి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్ వాస్కోడి గామా ఏరియా అధికారిగా బాధ్యతలు చేపట్టిన తన ప్రస్థానాన్ని ప్రారంభించి తొలి పోస్టింగ్‌లోనే సమర్థవంతంగా విధులు నిర్వరిస్తూ పై అధికారుల ప్రశంసలు పొందారు. హైదరాబాద్, విజయవాడ రైల్వే డివిజన్‌లలో రైల్వేలో అత్యంత కీలకమైన రైళ్ల నిర్వహణ, సరుకు రవాణా, వాణిజ్య, భద్రత విభాగాలలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి సేవలందించారు. దక్షజణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యదర్శిగా, విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయతలపెట్టిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఓఎస్‌డిగా, విజయవాడ డిఆర్ఎంగా, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, పని చేస్తూ తన ప్రతిభా సామర్థ్యాలతో గత ఆర్థిక సంవత్సరంలో 131.854 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.13039.25 కోట్లు రూపాయల ఆదాయాన్ని గణనీయంగా పెంచి దక్షిణ మధ్య రైల్వే గతంలో ఎన్నడూ లేనివిధంగా సరికొత్త రికార్డును నెలకొల్పారు.

# నేడు స్వామి అమ్మవార్ల కృష్ణానదీ విహారం

## - మల్లేశ్వర స్వామివార్ల ఆలయాభివృద్ధికి విరాళం - వెల్లివిరిసిన భక్తితో పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

## - స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో ద్వాదశ ప్రదక్షిణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం ప్రదోష కాలంలో పంచహారతుల సేవ అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యముల నడుమ 1.పంచమహా వాధ్యము, 2.వేదపఠనము 3.రుద్రసూక్తము, 4. స్తోత్ర పఠనం, 5.భేరి, 6.కాహలకము (కొమ్ముబూర), 7.కాంస్యనాదం, 8.వీణానాదం,


శ్రీ స్వామి అమ్మవార్లు తెప్పపై నదీవిహార విశేషాలు తెలుపుతున్న ఆలయ చైర్మన్, ఈవో, శ్రీ స్థానాచార్యులు, పాలక మండలి సభ్యులు

9.మురళీనాదం, 10.గానము, 11.నృత్యం, 12 మౌనం ద్వాదశ అంశములలో ఒక్కో అంశముతో ఒక్కో ప్రదక్షిణ చొప్పున ద్వాదశ ప్రదక్షిణలు స్వామి అమ్మవార్ల నామస్మరణతో అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు అద్దాల మండపములో పవళింపసేవ నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ, చింతా సింహాచలం, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మ, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, అర్చకులు మరియు ఇతర సిబ్బందితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**- వెల్లివిరిసిన భక్తితో పౌర్ణమి గిరి ప్రదక్షిణలు, శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్ల నదీ విహారం :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, జమ్మిదొడ్డి మీటింగ్ హాలు నందు శుక్రవారం తెప్పపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్ల విహార విశేషములను గురించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కేసరి నాగమణి, చింతా సింహాచలం, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఏఈవో ఎన్.రమేష్ పాల్గొన్నారు. ఆ క్రమంలో చైర్మన్ కర్నాటి రాబాబు మాట్లాడుతూ చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు సాయంత్రం వివిద వాహనాలపై నగర వీధుల్లో నగరోత్సవం చేసిన స్వామి అమ్మవార్లు ఉత్తరాయణ పుణ్య కాలం, కృష్ణానదిపై తెప్పపై విహారం చేయనున్నారు. ఈ శ్రీ స్వామి అమ్మవార్ల విహారమునకు భక్తకోటి ఎల్లరూ వచ్చి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. అనంతరం ఆలయ ఈవో మాట్లాడుతూ గురువారం 3వ పౌర్ణమి గిరి ప్రదక్షిణ దిగ్విజయం జరుగుటకు సహకరించిన అధికారులు, సిబ్బంది, మీడియా వారికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు దంపతులు రాగా, వారికి దర్శనానంతరం, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

**- శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయాభివృద్ధికి విరాళం :**

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మల్లేశ్వర స్వామివార్ల ఆలయం అభివృద్ధి పనులు చేపడుతున్నందున ఆలయా అభివృద్ధి పనులు నిమిత్తం విజయవాడ, కానూరు, తులసీనగర్, వసంత గోపాల్ అపార్ట్‌మెంట్‌కు చెందిన పావులూరి ముక్తేశ్వరరావు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు.

# ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## - దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

## - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్


సభలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపుసురేష్

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల గుండెతడి తెలిసిన వ్యక్తి కావడం వలన వారి ఆరోగ్యంపట్ల ఎనలేని శ్రద్ధచూపుతున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికి మంచి వైద్యం అందే కార్యక్రమాన్ని చేపడుతున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ చికిత్స కంటే నివారణ చాలా గొప్పదన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని ప్రజలందరికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే పేదలు జబ్బునపడితే అది ముదిరి చావుబతుకులతో కార్పోరేట్ వైద్యశాలల్లో చేరుతున్నారని లక్షల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికి ఆ జబ్బు నయంకాకపోవడంతో పాటు ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు అనేక మంది ఉన్నారని ఆయన అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ వైద్యశాలలపట్ల నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు.ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులు ఉండేందుకు సరయిన వసతులు ఉండేవికాదని, రోగులను పరీక్షించేందుకు డాక్టర్లు,సిబ్బంది ఉండేవారం కాదని కనీసం మందులు దొరకంకూడా కష్టంగా ఉండేదని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాంటే ఆందోళన చెందేవారని, ఖరీదైన వైద్యశాలలకు వెళ్ళేందుకు డబ్బులు లేక తమకు వచ్చిన రోగాలను ఎవరికి చెప్పకుండా మంచంలో పడి మృతి చెందేవారని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితులు తలెత్తకుండ ఉండేందుకు జగన్‌మోహన్‌రెడ్డి పేదింటి పెద్దకుమారుడై అన్నీ తానైచూసుకుంటూ ఆరోగ్యపట్ల శ్రద్ధ వహించే విదంగా చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. ప్రతి మండలానికి కనీసం రెండు పిహెచ్‌సీలో ఇద్దరేసి డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం చేస్తారని, పిహెచ్‌సీలో ఒక డాక్టర్ ఉంటే మరొక డాక్టర్ తనకు కేటాయించిన గ్రామాలలోని విలేజ్ హెల్త్‌క్లినిక్, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యం అందిస్తారని ఆయన అన్నారు. అనంతరం 104వాహనాన్ని మంత్రి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవీంద్రరెడ్డి, యంపిడివో యం.రంగసుబ్బరాయుడు, డాక్టర్లు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాహుల్, డాక్టర్ చంద్రశేఖర్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, గుర్రపుశాల సర్పంచ్ వాడాల పద్మవీరయ్య,వైఎస్ఆర్ నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం యాత్ర మరో మూడు రోజులు పెంచాలని భక్తుల డిమాండ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా పిలువబడే సలేశ్వరంలో కొలువైన లింగమయ్యపై నిర్వాహకులకు వివక్ష ఎందుకని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య (55) గుండె పోటుతో మృతి చెందాడు. గురువారం ఉదయం దర్శనానికి లోయలో వెళ్తుండగా రాయి మీద పడి గాయమై చనిపోవడం పట్ల నిర్వాహకులు సరైన ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సలేశ్వరం యాత్ర భక్తుల మనోభావాలతో, ప్రాణాలతో ఆడుకోవడం సరికాదని సలేశ్వరం యాత్రికులు ధ్వజమెత్తారు. సలేశ్వరం యాత్ర లింగమయ్య దర్శనానికి వెళ్లే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమయ్యారనే అనుమానం వ్యక్తమవుతుంది. సలేశ్వరానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సలేశ్వరం యాత్ర వారం రోజులు పెట్టాలని సూచించారు. విషయంపై ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమీక్షలో కూడా ప్రస్తావించినట్లు సమాచారం. 4 గంటల పాటు ఏక తాటిగా నడవలేని భక్తులకు వైద్య సిబ్బంది పరీక్షలు చేసి భక్తులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించిన ఆరోగ్య శాఖ ఆ ప్రయత్నం చేసినట్లు కనిపించడం లేదన్నారు. సలేశ్వరం వచ్చే భక్తుల సౌకర్యార్థం మూడు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముగ్గురు భక్తులు చనిపోవడం చాలా బాధకరమన్నారు. తెలంగాణ అమర్‌నాథ్ యాత్రలో పిలువబడే సలేశ్వరంలో కొలువైన లింగమయ్యపై వివక్ష ఎందుకని భక్తులు పేర్కొంటున్నారు.


కాలి నడకన సలేశ్వరం వెళ్తున్న ఎస్పీ కుటుంబ సభ్యులు



# తిరుమలలో హైకోర్టు సిజె జస్టిస్ పికె మిశ్రా

## -నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర కుటుంబంతో కలసి గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమల పద్మావతి అతిథిగృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి జస్టిస్ మిశ్రకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శుక్రవారం వేకువజామున వెంకన్నను దర్శించుకుని ఆశీస్సు లందుకోనున్నారు.

# పరిసరాల అపరిశుభ్రతతో దోమల దండయాత్ర

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ప్రకాశం జిల్లా స్థానిక కంభంలో చూసినట్లయితే దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పారిశుధ్యలోపం లేక అధికారుల నిర్లక్ష్యం అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. విష జ్వరాలు భారిన పడుతున్న చిన్నారులను చూసి తమ తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దోమల బెడత ఎక్కువగా ఉన్నప్పటికి సంబంధిత అధికారులు చూసిచూడనట్లు పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారు డ్రైనేజీలను చూసినట్లయితే అవి పూర్తి స్థాయిలో చెత్తతో నిండుగా దర్శనమిస్తున్నాయి. అయినప్పటికి పంచాయతీ అధికారులలో ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయం. కంప్యూటర్ కాలంలో దోమల బెడత నుంచి తాము తప్పించుకోలేకపోతున్నాంటూ స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలు అపరిశుభ్రంగా ఉండడమే దీనికి ప్రధాన కారణం, డ్రైనేజీలను శుభ్రపరిచి వాటి మీద బ్లీచింగ్ ఫౌడర్ చల్లినట్లయితే దోమల వ్యాప్తిని నివారించవచ్చని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. అధికారులకు ఎన్నో మార్లు ఫోన్ల ద్వారా విన్నవించుకున్న ఈ రోజు వరకు ఏ అధికారి కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. కంభం గ్రామ పంచాయతీ ఆఫీసు సమస్యలతో అర్జీలు తీసుకొని సమస్యను పరిష్కరించమని తిరిగినా కార్యాలయంలో ఏ అధికారి లేకపోవడం చాలా బాధాకరం. రడైనేజీ కాలువ లను మరమ్మత్తు చేయకుండా రోడ్లపైకి నీళ్లు వచ్చి నిలబడటం ద్విచక్ర వాహనాలు, ప్రజలు వాటి పై నుంచి నడిచి ఆ దుర్వాసన దట్టుకోలేక వాంతులు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. శీలం వీధిలోని కాలువ గట్టు పక్కన గుడి కూత వేటుదూరంలోనే డ్రైనేఈ సమస్య ఏర్పడటం భక్తులు అటు ఇటు తిరుగుతూ ఎంతో బాదను ఆ దుర్వాసన తట్టుకోలేక ఎంతో బాదను వ్యక్తం చేస్తున్నారు. శీలం వీధిలో కాలువ గట్టు దగ్గర ఒక పార్టీ నాయకుడు ఎన్నో మార్లు స్పందనలో అర్జీలు ఇచ్చిన ఈ రోజు వరకు ఏ అధికారి కూడా ఆ ఇంటి



దగ్గరికి రాకపోవడం ఎంతో బాధిసుత ందని ఆ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో మార్లు కంభం పంచాయతీ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఈ సమస్య పట్టించుకోకపోవడం దారుణమని కంభం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో బ్లీచింగ్ చల్లకపోవడం కాలువలపై మందులు చల్లకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ

## ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభించిన మంత్రి బొత్స

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంటివద్దకే వైద్య సేవలను అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలోని ద్వారపూడి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం లాంచనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా 104 సంచార వైద్యశాలలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం రాష్ట్రంలో ఒక విప్లవాత్మక కార్యక్రమంగా అభివర్ణించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, పేదల ఇంటివద్దకే వైద్య సేవలను అందించడం ఒక వినూత్న ప్రక్రియగా పేర్కొన్నారు. ప్రజల బాగోగులను పట్టించుకొనే ప్రభుత్వమే పదికాలాలు నిలిచి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని 66 పిహెచ్‌సిల్లోనూ ఇద్దరు వైద్యులను నియమించామని, ఒక డాక్టర్ ఆసుపత్రిలో ఉంటే, మరో డాక్టర్ 104 వాహనంలో గ్రామాలకు వెళ్లి వైద్యం అందిస్తారని చెప్పారు. గొప్ప సదుదేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఇలాంటి గొప్ప విధానం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. దీనివల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంతో పాటు, ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఇప్పటికే ఇంటింటికీ పింఛన్, రేషన్ పంపిణీ చేస్తున్నామని, తాజాగా ఇంటింటికీ వైద్య సేవలకు శ్రీకారం చుట్టామన్నారు. అవినీతి, లంచగొండితనం లేని ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని, సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులు నేరుగా ముఖ్యమంత్రికే ఫోన్ చేసి చెప్పుకోవచ్చని సూచించారు.

కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లవద్దని సూచించారు. కొందరు ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లి, రోగం ముదిరిపోయాక ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం పోషకాహారాన్ని పంపిణీ చేస్తోందని, దానిని వినియోగించుకొని రక్తహీనత నుంచి బయటపడాలని కోరారు. రక్తం పెరగాలంటే చింతపండు వాడకాన్ని, జంక్ ఫుడ్స్‌ను తగ్గించాలని, చిరుధాన్యాల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఆడపిల్లలను కూడా కనీసం డిగ్రీవరకు చదివించాలని కోరారు. యుక్త వయసు యువతీ యువకులపై దృష్టిపెట్టి, వారి నడవడికను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.వి.రమణకుమారి, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, ఎంపిపి మామిడి అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాధ్, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తాశీల్దార్ సి.హెచ్.బంగార్రాజు, ఎంఈఓ రాజు, నడిపేన శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం ఎత్తులో తేడా ఉండదు: అంబటి రాంబాబు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:**పోలవరం ఎత్తులో ఎటువంటి తేడా ఉండదని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.ఈ అంశంపై జనసేన నాయకులు పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌లు అభూత కల్పనలతో ప్రజలతో నమ్మించాలని నానా విధాలుగా ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు కట్టుకథలు నిజం అనుకుని కేంద్రజలశక్తి మంత్రి గజేంద్రషేకావత్ దగ్గర ఏదో మాట్లాడి అభాసు పాలయ్యారన్నారు. తాడేపల్లిలో వైకాంగ్రెస్‌పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు స్క్రిప్ట్,కొన్ని మాధ్యమాల కట్టుకథలు నమ్మి పవన,నాదెండ్ల ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారు.వీరి ఢిల్లీ పర్యటనలో



బిజెపి తమ వైఖరి స్పష్టంగా వెల్లడించి ఉంటుందన్నారు.ఇక పార్టీతో విడాకులు తీసుకుని టీడీపీతో కలిసి నడవాలని పవన్ అనుకుంటున్నారన్నారు.చంద్రబాబును సీఎంను చేసేందుకు పార్టీని పెట్టారన్నారు.జనసేన పార్టీ గ్రాఫ్ రోజు,రోజు పడిపోతుందన్నారు. ఆ పార్టీ తనకంటూ అస్థిత్వాన్ని కాపాడుకోలేని,ఒక సైద్ధాంతిక విధానం పరిస్ధితులో ఉందన్నారు.పోలవరం ప్రాజెక్టు 45మీటర్లుపై ఎత్తుకు అనుగుణంగా రూపొందించిన డిజైన్ మేరకే నిర్మిస్తామన్నారు. సీఎం జగన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,95శాతం మందికి సంక్షేమ పథకాలు అందుతున్న అంశాన్ని గమనించి చంద్రబాబు అసూయతో అట్టుడుకిపోతున్నాడన్నారు.

ఎంఎల్‌సీ ఎన్నిక ఒక్కటి గెలిస్తే ఏదో ఘనం విజయం సాధించినట్లు.ఇక రాష్ట్రంలో తన పార్టీ అధికారంలోకి వచ్చినట్లు కలలు కంటున్నాడన్నారు.ప్రజలు ఆయన రెండో సారి గట్టి గుణపాఠం చెబుతారన్నారు.

# పరిష్కారం కానప్పుడు పోరాటమే - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



హౌస్ అరెస్టు చేయడంతో ఇంటి దగ్గరే దీక్ష చేస్తున్న కోటంరెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీ ఎమ్మెల్యేగా నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా, సీఎం స్వయంగా హామీలు ఇచ్చినా, జీవోలు ఇచ్చినా ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం ఎవరి తప్పిదమో నన్ను విమర్శించే అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సకల శాఖామంత్రి సమాధానం చెప్పాలని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం నుండి హౌస్ అరెస్ట్‌లో ఉన్న కోటంరెడ్డి ఇంటిలోనే అనుచరులతో కలిసి జలదీక్షకు బదులుగా నిరసన దీక్ష చేపట్టి సాయంత్రం 5గంటలకు దీక్షను విరమించారు. అనంతరం దీక్ష శిబిరంలో మీడియాతో మాట్లాడారు. పొట్టేపాలెం కలుజుపై వంతెన, ములుమూడి కలుజుపై వంతెన, పొట్టేపాలెం-తాడిపత్రి రోడ్డు నిర్మాణం కోసం తాను అనేక దఫాలు సీఎంని కలవడంతో ఆయన స్వయంగా మూడు సంవత్సరాల 11నెలల క్రితం ఆ పనులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారని, అయితే ఇంతవరకు ఒక్క పని కూడా టెండర్లు పిలవడంగాని, పనులు మంజూరు చేస్తూ సంబంధిత శాఖలు ఆదేశాలు ఇవ్వడం గాని జరగలేదంటే దీని వెనుక ఎవరి కుట్ర ఉందని, సీఎం ఆదేశాలకు కూడా దిక్కులేకపోతే తాను ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఒక్క అధికార పార్టీ ఎమ్మెల్యేగా తాను దాదాపు 4 ఏళ్ళపాటు రూరల్ నియోజకవర్గంలో సామరస్యంగా పోరాడి అలసిపోయి ఇక భరించలేక గట్టిగా మాట్లాడుతున్నానన్నారు. జలదీక్షను ప్రభుత్వ పెద్దలు పోలీసులతో బలవంతంగా ఆపివేయిస్తున్నారు. ఆమంచర్లలో పారిశ్రామిక వాడ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 500 ఎకరాలు సేకరించి, భూ యజమానులకు నష్టపరిహారం కూడా చెల్లించారని ఇంతలో ప్రభుత్వం మారి ఈ ప్రభుత్వం ఏర్పడడంతో ఆ భూములను అటవీశాఖ భూములుగా పేర్కొంటూ పారిశ్రామికవాడ నిర్మాణాన్ని అడ్డగోలుగా ఆపివేయడంలో వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోవడం జరిగిందన్నారు. తాను ఎంతగా పోరాడినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం చేయాలని సీఎంని అనేకసార్లు కలవడం జరిగిందన్నారు. నెల్లూరు దర్గా అభివృద్ధికి రూ.15కోట్లు సీఎం మంజూరు చేసినా ఆర్థికశాఖ విడుదల చేయకపోవడం సీఎం కార్యాలయానికే సిగ్గుచేటన్నారు. తాను ఎంతో పోరాడి కొమ్మురుపాడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేయించగా కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదని ఆ పనిని మధ్యలోనే వదిలేశారని, అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఉదయం నుండి జలదీక్షకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పక్షాల నాయకులు, తన అనుచరులు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్‌జంక్షన్‌లో తెలుగు తమ్ముళ్ల మధ్య తోపులాట

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఏప్రిల్6, ప్రభాతవార్త :** అధినేత పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుతమ్ముళ్ళ మద్యతోపులాట చోటుచేసుకుంది. ఈనెల 13వతేదీ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు గుడివాడలో ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈనేపధ్యంలో అధినేత పర్యటనను జయ ప్రదం చేసేందుకు టిడిపి నాయకులు జిల్లా వ్యాప్తంగా పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో గురువారం హనుమాన్‌జంక్షన్‌లో బాపులపాడు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి పార్టీలో అసమ్మతి నాయకులను ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ యంపి కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరావు, బోడే ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని నాయకులు సూచించారు. అసమ్మతి నేతనలు కలుపుకుని ఐక్యంగా ముందుకు సాగాలని, ఏవైనా మనస్పర్ధలు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. మాజీప్రజాప్రతినిధులు వెళ్ళిపోయిన అనంతరం అసమ్మతి నాయకులకు పార్టీ నాయకులకు మద్యవాదులాట జరిగింది. పార్టీకార్యాలయం బయట నడిరోడ్డుపై ఇరువర్గాల మద్యమాటా మాటా పెరిగి తోపులాటకు దారితీసింది. కొంతమంది నాయకులు ఇరువురికి సర్దిచెప్పి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలపై తీసుకుంటున్న చర్యలు తెలపండి

## - లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపి చింతా అనురాధ

**అల్లవరం, ఏప్రిల్ 06, (ప్రభాతవార్త):** జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013 (ఎన్ ఎఫ్స్ ఏ) కింద లబ్ధిదారుల కవరేజీలో ప్రజా పంపిణీ వ్యవస్థలోని అసమానతలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు గురించి తెలపాలని అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ గురువారం లోక్‌సభలో ప్రశ్నించారు. అదేవిధంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పేదరిక స్థాయిలను నిర్ధారించడానికి కేంద్రం చేపట్టిన అధ్యయనాల గురించి సమాచారంతో పాటు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కవరేజీకి సంబంధించి ఏమైనా మార్పులు ఉండబోతున్నాయా అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం,ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను కోరారు.దీనిపై గ్రామీణాభివృద్ధి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి సమాధానమిస్తూ జాతీయ ఆహార భద్రతా చట్టం,2013 గ్రామీణ జనాభాలో 75శాతం వరకు, పట్టణ జనాభాలో 50శాతం వరకు కవరేజీని అందిసో_ందని చెప్పారు. ఈ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం, ప్రతీ రాష్ట్రానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పబ్లిక్ డిస్ట్రిల్ సిస్టమ్ కింద ఉన్న శాతం కవరేజీని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని, అదేవిధంగా రాష్ట్రంలో కవర్ చేయాల్సిన మొత్తం వ్యక్తుల సంఖ్య సంబంధిత గణాంకాలు, ప్రచురించబడిన జనాభా లెక్కల ఆధారంగా లెక్కించబడుతాయని సాధ్వి నిరంజన్ జ్యోతి పేర్కొన్నారు. లబ్ధిదారుల కవరేజీని 2011-12లో అప్పటి అధ్యయనాల ఆధారంగా ప్రణాళికా సంఘం (నీతి ఆయోగ్) నిర్ణయించిందని, ప్రస్తుతం ఈ చట్టం కింద కవరేజీలో సవరణ ప్రతిపాదన ఏదీ ..ప్రభుత్వం పరిశీలనలో లేదని, ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే కవరేజీ కొనసాగనుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# గ్రూప్-4 మెయిన్ పరీక్ష ప్రాథమిక కీ విడుదల

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-4 మెయిన్ పరీక్ష ప్రాథమిక కీ విడుదలయ్యింది. రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా మెయిన్ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు సంబంధించి గురువారం పరీక్ష సమాధానాల ప్రాథమిక కీని ఏపీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. ఆన్‌లైన్‌లో జరిగిన ఈ పరీక్ష ప్రాథమికకీ పైన ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఏప్రిల్ 7 నుంచి 9వ తేదిలోపు ఆన్‌లైన్‌లో తెలియజేయవచ్చని అభ్యర్థులకు సూచించింది. పోస్టు,వాట్సాప్,.ఎస్ఎంఎస్,ఫోన్ వ్యక్తిగతంగా సమర్పించడం తదితర రూపాల్లో అభ్యంతరాలను స్వీకరించబోమని అధికారులు తెలిపారు.జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ, జనరల్ ఇంగ్లీషు, జనరల్ తెలుగు కీలకు వెబ్‌సైట్ ఏపీపీ ఎస్‌సీ ఉంచింది,వీటిని పరిశీలించి అభ్యంతరాలు తెలపడానికి రేపటి నుంచి మూడు రోజుల గడువును ఇచ్చింది.ఈ లోపుగా అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాల్సి వుంటుంది.అభ్యంతరాలను పరిశీలించిన తరువాత ఫైనల్‌కీని విడుదల చేసే అవకాశం ఉంది.



# జనగామలో గంటల వ్యవధిలోనే భార్యాభర్తల ఆత్మహత్య

## భార్య మృతితో మనోవేదనకు గురైన ఎస్ఐ

## సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్ఐ శ్రీనివాస్ మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలో గంటల వ్యవధిలోనే దంపతులు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం.. జనగామలో కొన్నేళ్లుగా ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కాసర్ల శ్రీనివాస్(52) భార్య స్వరూపతో కలిసి పట్టణంలోని వెంకన్నకుంటలో నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి భార్యభర్తలు గొడవపడినట్లు స్థానికులు తెలిపారన్నారు. గురువారం ఉదయం ఎస్ఐ భార్య స్వరూప (45) బాత్‌రూమ్‌లోని కిటికికి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కాగా నిద్రనుంచి లేచి బాత్‌రూమ్‌కు వెళ్లిన శ్రీనివాస్‌కు భార్య ఉరేసుకుని విగత జీవిగా ఉండడం చూసి బోరున రోదిస్తుండడంతో విషయం తెలుసు కున్న స్నేహితులు, బంధువులు ఇంటికి వచ్చి శ్రీనివాస్‌ను పరామర్శించారు



. ఎస్ఐ నివాసానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జి సీఐ నాగబాబు చేరుకుని పరిశీలించారు. భార్య మృతికి గల కారణాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు అడిగి తెలుసుకున్నారు. అయితే అప్పటివరకు బెడ్‌రూమ్‌లో ఉన్న ఎస్ఐ శ్రీనివాస్ బాత్‌రూంకి అని చెప్పి లోపలికి వెళ్లి తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

ఎస్ఐ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలిపారు. బుధవారం రాత్రి శ్రీనివాస్, స్వరూపల మధ్య కుటుంబ, ఆర్థికసంబంధిత విషయాలపై గొడవ జరిగిందని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిగాక మిగిలిన విషయాలు వెల్లడిస్తామని డీసీపీ తెలిపారు. అనంతరం ఎస్ఐ దంపతుల మృతదేహాలను జనగామ జిల్లా ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం అనంతరం వారి స్వస్థలమైన గోదావరిఖనిలోని పెద్దపల్లికి తరలించారు.

**ఎస్ఐ శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించిన వరంగల్ సిపి**

భార్య చనిపోయిందనే మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జనగామ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్‌తోపాటు అతని భార్య భౌతికకాయాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ సందర్శించారు.

# అటవీ ఆక్రమణల పట్టాలపై కుట్ర

## సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** అటవీ భూముల ఆక్రమణకు పట్టాలు చేసే క్రమంలో ఒక కుట్ర జరుగుతోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది. దీనిపై విచారణ కమిటీని వేసి అర్హులైన వారికి మాత్రమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి గురువారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఒక లేఖ రాశారు. దాన్ని మీడియాకు విడుదల చేస్తూ చట్టాన్ని పక్కన పెట్టి అటవీ భూముల పంపకాన్ని చేపట్టడం సరికాదని, ఇందువల్ల తెలంగాణలో అడవులు అంతరించిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. అటవీ హక్కుల చట్టాన్ని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కొత్తగా దరఖాస్తులను తీసుకుని అటవీ ఆక్రమణలను పట్టాలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా అటవీ ఆక్రమణ 2005 కంటే ముందు జరిగిందని చెబితే చాలని ఒక విచిత్రమైన వాదనను తెరపైకి తెచ్చిందని పేర్కొన్నారు. 2005 నుండి ఇప్పటి వరకూ దాదాపు 11.5 లక్షల అటవీ భూమి ఆక్రమణకు గురికాగా అదంతా ఈ సంవత్సరానికి ముందే జరిగిందనే కుట్ర జరుగుతోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. భూ పంపకం ద్వారా ఎన్నికల్లో లబ్ది చేకూరవచ్చునోమో కాని దీర్ఘకాలికంగా పర్యావరణానికి చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి తీసుకునే అన్ని చర్యలను స్వాగతిస్తున్నామని, అదే సమయంలో అటవీ హక్కుల చట్టానికి, కోర్టు ఉత్తర్వులకు లోబడి మాత్రమే పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

# రూ.10 వేల కోట్లకుపైగా ఫుడ్ ప్రాసెసింగ్ మూలధనం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**ప్రస్తుత 2022-23 ఆర్థికసంవత్సరంలో తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్థిర మూలధనం 10 వేల కోట్ల రూపాయలను దాటే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల క్రితం ఈ రంగంలో స్థిర మూలధనం 4,436 కోట్ల రూపాయలు ఉండగా, ఇది ఇప్పుడు 53 శాతం పెరిగి రూ. 6,812 కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. అలాగే 2,500 కోట్లకు పైగా పెట్టుబడులతో పలు మెగా ప్రాజెక్టులు అండర్ ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి.

# గరుడునిపై మలయప్ప అభయం



**తిరుమల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి పున్నమివెలుగుల్లో మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్ర దీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఓ అల్లంసురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం సచివాలయానికి వచ్చి వృద్ధుడు మృతి



**రేపల్లె (బాపట్ల జిల్లా)., ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** వృద్ధాప్య పెన్షన్ కోసం సచివాలయం వద్దకు వెళ్ళిన వ్యక్తి మృతి చెందిన సంఘటన రేపల్లె నియోజకవర్గం నగరం మండలం అద్దంకివారిపాలెంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ఎస్సై కథనం ప్రకారం అద్దంకివారిపాలెంకు చెందిన కేశన మస్తాన్‌రావు (78) పెన్షన్ తీసుకునేందుకు తన కుమారుడి బైక్ ఎక్కి సచివాలయం వద్దకు రాగా తన కుమారుడు వెంకటేశ్వరరావు తన తండ్రి కేశన మస్తాన్‌ను సచివాలయం అరుగుపైన కూర్చోబెట్టి పనిమీద షాపు వద్దకు వెళ్ళి ఉండగా అదేసమయంలో తన తండ్రి పడిపోయినట్లు సమాచారం రావడంతో 108కి స్థానికులు సమాచారం అందించడంతో 108సిబ్బంది వచ్చి మస్తాన్‌ను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలియజేశారు.ఈ విషయమై కుటుంబ సభ్యులు మస్తాన్ మృతదేహాన్ని సచివాలయం ముందుంచి తమకు న్యాయం చేయాలంటూ గొడవ చేస్తున్నారని ఈ విషయమై మృతునిక కుమార్డు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత_ం రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న మార్చురికీ తరలించామన్నారు.కేసు నమోదచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# జంగారెడ్డిగూడెంలో విజిలెన్స్ దాడులు

## - రూ.35లక్షలు విలువైన పిడిఎస్ బియ్యం, ధాన్యం స్వాధీనం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని శ్రీలక్ష్మీగణపతి మోడరన్ రైసు మిల్లుపై జిల్లా విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు ముందుగావచ్చిన సమాచారం మేరకు అధికారులు ఈ దాడులు చేశారు. బుట్టాయగూడెంకు చెందిన ఒక వ్యక్తి పీడీఎస్ బియ్యాన్ని రూ.8లకు కొనుగోలు చేసి, మిల్లుకు రూ.15లు చొప్పున విక్రయించడానికి తీసుకురాగా, 35 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అలాగే, రిజిస్టర్లలో నమోదు కాని 1370 క్వింటాళ్ళ ధాన్యం, 65 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని, బడా బస్తీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సీఐ విల్సన్‌బాబు ఆధ్వర్యం వహించారు. యలమర్తి సత్యకిరణ్ అనే వ్యక్తి ఈ రైసు మిల్లును లీజుకు తీసుకుని మిల్లును నడుపుతున్నారని, మిల్లు యజమానిపై 6ఎ, 7(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ విల్సన్‌బాబు తెలిపారు.

# దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం లేదు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదేళ్ళుగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మచ్చలేని పాలనతో ఆదర్శంగా నిలుస్తున్నారని ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రశంసించారు.దేశంలో ఇప్పట్లో బిజెపికి ప్రత్యామ్నాయం లేదన్నారు.42వ బిజెపి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయ,ఈ కార్యక్రమాల్లో పార్టీ పతాకాన్ని సోము వీర్రాజు ఎగురవేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్6న భారతీయ జనతాపార్టీ రూపొందిందన్నారు.యోగా దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తింపచేయడంలో మోడీ కీలక పాత్రను వహించారన్నారు.యోగాకు విశ్వగురువుగా భారత్‌ను అవరింపచేసారన్నారు.ప్రపంచదేశాలలో శాటిలైట్‌కు సంబందించి అనేక యంత్రాలు సముద్రంలో పడిపోతే,అటువంటిని సైతం గుర్తించే దిశకు భారత్ సాంకేతికంగా ఎదిగిందన్నారు.డిఫెన్స్‌లో రాబోయే రోజుల్లో ప్రపంచదేశాలకు మన దేశం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.లక్షల కోట్లు ఆయుర్వేద మందులను ప్రపంచదేశాలకు అందిస్తున్నామన్నారు.భారతదేశంలోన కరోనా వ్యాక్సిన్ తయారు చేసి, 120దేశాలకు సరఫరా చేస్తున్నామన్నారు.నరేంద్రమోడీ కారణంగా ఇవన్ని భారతదేశం సాధించిన ఘనతగా సోము వీర్రాజు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో,పట్టణాలో భారతీయ జనతాపార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాలు జరిగాయి.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మూడో చార్జిషీట్ దాఖలు చేసిన ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 6:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ మరో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాగుంట రాఘవ,గౌతమ్ మల్హోత్ర,రాజేశ్ జోషిలపై ఈడీ చార్జ్‌షీట్ వేసింది. ఫిబ్రవరి 7వ తేదీన గౌతమ్ మల్హోత్ర,8న రాజేశ్ జోషి, 10న మాగుంట రాఘవను అరెస్ట్ చేసినట్లు ఈ చార్జ్‌షీట్‌లో ఈడీ తెలిపింది. ఈ అనుబంధ చార్జ్‌షీట్‌పై ఈనెల 14న సిబిఐ ప్రత్యేక కోర్టు విచారణ జరపనుంది. కేసు దర్యాప్తును సంబంధించి ఈ అనుబంధ చార్జ్‌షీట్‌లను పరిగణలోకి తీసుకోవాలో లేదో అనే విషయాన్ని సిబిఐ ప్రత్యేక కోర్టు తేల్చనుంది.

# కేన్సర్ రోగులకు సాంత్వన చేకూర్చడంలో బసవతారకం సేవలు అభినందనీయం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



బసవతారకం ఆసుపత్రిలో 24 పడకల నూతన డేకేర్ వార్డును చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు సాంత్వన చేకూర్చడంలో బసవతారకం ఇండో-అమెరికన్ ఆసుపత్రి చేస్తున్న కృషి, అందిస్తున్న సేవలు అభినందనీయమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఈ మేరకు గురువారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 24 పడకల నూతన డేకేర్ వార్డును చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ముందుగానే నివారించే చర్యలు చేపట్టాలని, అందుకోసం వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యురాలిగా హాస్పిటల్‌లో పేషెంట్లు విరివిగా రావాలని కోరుకోనని అయితే ఈ ఆ హాస్పిటల్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ వైద్యం అంది వారికి వ్యాధి నయంచేసి ఇంటికి పంపించడానికి ప్రయత్నంచేస్తే సంతోషం కలుగుతుందన్నారు. ఒక హాస్పిటల్ నడ పడం ఎంత కష్టమో వైద్యురాలిగా తనకు తెలుసని, అటువంటిది ఇంతపెద్ద హాస్పిటల్‌ను అందులోనూ 25 శాతం మందికి తక్కువ ధరలు, ఉచితంగా వైద్యం అందిస్తూ నడపడమే యాజమాన్యం చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా హాస్పిటల్ నడుపుతూ గొప్ప సేవలు అందిస్తున్నారన్నారు.

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకులందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రి మారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



# ఛాలెంజింగ్ రోల్ చేశా

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.

# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు

నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారంకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్మ్‌లలో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్పటికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని



కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసారం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినందించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు

**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణాసురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నోసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.

**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్ట్స్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే నటించారు.. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్



అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమోషన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.




# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'

కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# అమ్మో.. పిల్లలు !

గర్భందాల్చిన చిన్నారి, నీలిచిత్రాలు చూస్తున్న టీనేజర్లు, రోజు రోజూ ఇలాంటి వార్తలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొబడుస్తోంది కదూ! గుండె దద్దరిల్లినా, మెదడు మొద్దుబాలినా.. తేరుకుని హమ్మయ్య మన పిల్లలు కాదని ఊపిరి పీల్చుకుంటాం. మనమేం చేయగలం లెమ్మని ఆలోచనల్ని అక్కడితో తెంపేసి మరో పనిలో మునిగిపోతాం. కానీ ఇది కాల్లో ముల్లు గుచ్చుకోవడం లాంటి చిన్న విషయం కాదు. కాలిబాటే తెగిపోయి జీవనం స్తంభించేంత భయానక పరిస్థితి. ఆ చీడ, పీడలు మరింత పెచ్చరిల్లి మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన బాధ్యత అమ్మలుగా మనందరి మీదా ఉంది. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా మానసిక వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. మరి పాటించి మన చిన్నారుల్ని కాపాడుకుందామా..

- కథలనేవి కాలక్షేపానికే అనుకుంటారు చాలామంది. నిజానికవి కౌన్సెలింగ్ మాత్రలు. అందుకే పిల్లకి చక్కటి నీతికథలు చెప్పండి. అలాగే ప్రపంచ ప్రముఖుల గాథలు లేదా వాళ్ల జీవితాల్లో స్ఫూర్తిదాయక సన్నివేశాలు చెప్పండి. అవెంతో ప్రభావం చూపుతాయి. అద్భుతాలు జరిగి పిల్లలు మహోన్నత స్థాయికి చేరినా చేరకున్నా అధమ స్థితి మాత్రం వాటిల్లదు. ఈ పని మొగ్గదశలోనే చేయాలి.



- ఒకసారి తప్పుదారి పట్టారంటే అది ఎంత దూరమైనా తీసుకెళ్లొచ్చు. ఘోర పతనావస్థలోకి నెట్టేయొచ్చు. కనుక గాడి తప్పకుండానే, చెడు రుచి చూడకుండానే జాగ్రత్తపడండి. లేదంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమౌతుంది.
- మన పిల్లలు బోల్డన్ని విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చేయడం సాధారణమైంది. కానీ సాంకేతిక నిపుణుల సాయం తీసుకుని అశ్లీల వెబ్‌సైట్లు ఓపెన్ కాకుండా చూడండి. అలాగే వాళ్లు ఎలాంటి అంశాలను చూస్తున్నారో బ్రౌజింగ్ డేటా గమనిస్తుండండి.
- మీ చిన్నారుల చూపులు, చేష్టలు, ప్రవర్తనా శైలిని కనిపెడుతూ ఉండండి. ఏదైనా తేడా కనిపిస్తే చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఫలానా వ్యక్తి చెడు పని చేయడం వల్ల జైల్లో మగ్గిపోతున్నారు. లాంటి సంఘటనలు గుర్తుచేయండి. పరిణామాలు ఎంత తీవ్రమో చెప్పండి. అవి భయాన్ని కలిగిస్తాయి. పశ్చాత్తాపమూ మొదలవుతుంది.
- వాళ్ల ప్రవర్తన వికృతంగా ఉందని అనుమానం వచ్చినా, స్పష్టంగా తెలిసినా నిర్లక్ష్యం చేయొద్దు. క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించి మార్పుకు యత్నించండి. లేదంటే భీరీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ❑

# సర్వమానవాళికై బలైన ప్రభువు



నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా

**నేడు** 'గుడ్‌ఫ్రైడే'. యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన ప్రాణాన్ని బలిగా ఇచ్చిన దినాన్ని 'శుభశుక్రవారం' అంటారు. ఆయన మరణం ద్వారా మానవుడికి పాపం నుంచి విముక్తి లభించింది. మనందరి దోషాలను తనపై వేసుకుని, మనకు రావాల్సిన శిక్షను ఆయన పొందారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి ఎవరూ అబద్ధాలు చెప్పమని, దొంగతనం చేయమని, ఇతరులను హింసించమని బోధించరు. కానీ ఏదైనా తప్పు చేసినప్పుడు వారిని అడిగితే వెంటనే 'లేద'ని అంటారు. ఎందుకని? మనలో ఉండే పాప స్వభావం బట్టి మనలో ఏదీయు మంచిది లేదు. మనం ఎప్పుడూ ఇతరులను విమర్శిస్తూ, మనల్ని మనమే గొప్పగా చెప్పుకుంటూ, హెచ్చించుకుంటూ ఉంటాం. ఇది మానవ సహజ లక్షణం. ఇది తప్పని తెలిసినా, మళ్లీ మళ్లీ పొరపాట్లను చేస్తూనే ఉంటాం. మనల్ని ప్రేమించే వారినే మనం ప్రేమిస్తాం. మనల్ని హింసించేవారిని, విమర్శించేవారిని ప్రేమించలేం. ఇది మనకెంతో కష్టం కూడా. అయితే యేసుక్రీస్తు ఏ తప్పు చేయలేదు. ఆయన జన్మమే పరిశుద్ధమైనది. ఆయన జీవించిన ముప్ఫై మూడున్నర సంవత్సరాలు నీతిగా, నిజాయితీ బతికారు. రోగులను స్వస్థపరిచారు. చనిపోయిన వారిని బతికించారు. ఎవరికీ అన్యాయం కానీ కీడుకాని తలపెట్టలేదు. చివరికి మనకోసం తన ప్రాణాలను ఇచ్చారు. అందుకే ఇది గుడ్‌ఫ్రైడే అయింది. ఆయన మరణం ద్వారా పాపపు లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు 'రక్షణ' అనే ధన్యత లభించింది. అందుకే ఇది 'శుభశుక్రవారం'గా కీర్తించబడింది. గుడ్‌ఫ్రైడే నాడు క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడుమాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు ఎంతో అర్థంతో కూడినవే కాదు, అవి మనకూ ఆదర్శమైనవి, కాబట్టి ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే నాడు 'ఏడు' మాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు, వాటి అర్థం గురించి మనం తెలుసుకుందాం.

**1. యేసు 'తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).** దేవాదిదేవుడైన యేసుక్రీస్తును సిలువ వేసి హతమార్చడం ఎంతటి ఘోరపాపమో ప్రజలు గ్రహించలేని స్థితిలో ఉండడం బట్టి ప్రభువు క్షమించమని వేడుకున్నాడు. ఆనాటి యూదులు ప్రభువును సిలువ వేశారు. కానీ ప్రభువే తన ప్రాణాల్ని మనకోసం త్యాగం చేశారు. 'ఎవడును నా ప్రాణము తీసికొనడు, నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకును నాకు అధికారము కలదు, నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను' (యోహాను 10:18). మనకోసం చనిపోయేందుకే ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ఆయన మరణం ద్వారా మనకు నిత్యరాజ్యభాగ్యం లభించింది.

**2. 'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).** యేసుప్రభువుతోపాటు ఇద్దరి దొంగలను కూడా సిలువ వేశారు. కుడివైపున ఒకరిని, ఎడమవైపున ఒకరిని సిలువ వేశారు. వారిలో ఒక దొంగ పశ్చాత్తాపంతో ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మొదట ఇద్దరు దొంగలు ప్రభువును అపహాసిం చారు. అయితే వీరిలో ఒకరికి కనువిప్పు కలిగింది. మనం చేసిన దొంగ తనం, పాపాలకు తగిన శిక్షను అనుభవిస్తున్నాం. అయితే ఈయన (యేసుక్రీస్తు) ఏపాపం చేయలేదు అని మనసులో పశ్చాత్తాపంతో కూడిన భావన మెదిలింది. దీంతో ఆ దొంగ ప్రభువును క్షమించమని వేడుకున్నాడు. తన రాజ్యంలో జ్ఞాపకం చేసుకోమని కోరాడు. దీంతో ప్రభువు ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, తనతోపాటు పరదైసులో ఉంటావని అభయమిచ్చాడు.

**3. 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27).** యేసుక్రీస్తు ఇంటికి పెద్దకుమారుడు కావున, తన బాధ్యతల్ని మరణించే సమయంలో కూడా మర్చిపోలేదు. మరియ, యోసేపులకు కుమారులు ఉన్నారు. యోసుపు అప్పటికే మరణించాడు. దీంతో ప్రభువు తల్లి పోషణబాధ్యతల్ని తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు. ఇది నేటి కుమారులకు తమ తల్లిదండ్రుల బాధ్యతల్ని విస్మరించకుండా ప్రభువు ఆదర్శవంతంగా మనకు చూపించాడు.

**4. 'ఎలోయీ, ఎలోయీ, లామ సబక్తానీ' ఈ మాటకు అర్థం 'నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని' (మార్కు 15:34)** అన్నాడు. యేసుప్రభువు తాను జీవించనంత కాలం ప్రతిచోట కూడా 'నా తండ్రి' అని చెప్పేవాడు. తన శిష్యులతోకాని, యూదులు, యాజకులతో 'నా తండ్రి' అని సంబోధించేవాడు. అయితే సిలువలో మాత్రం తండ్రి, కుమారుల అనుబంధం తెగిపోయింది. మన దోషాన్ని ప్రభువు తనపై వేసుకోవడం వల్ల ఆయన నేరస్తుడిగా మార్చబడ్డాడు. అందుకే తండ్రి అయిన దేవుడు తన కుమారుడి చేయిని విడిచిపెట్టి, ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను విధించాడు. అందుకే ప్రభువు ఈ ఒక్కచోట మాత్రం 'నా దేవా' అని అన్నాడు.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మనందరి నిమిత్తం యేసుప్రభువు సిలువలో దాహంతో అలమటించాడు.

**6. 'సమాప్తమైనదని చెప్పి' (యోహాను 19:30).** యేసుప్రభువు తన ప్రాణాల్ని మనకోసం అర్పించేందుకు వచ్చాడు కాబట్టి, తాను వచ్చిన పనిని పూర్తిచేసి, తన తండ్రిని మహిమపర్చినందుకు సంతృప్తితో సమాప్తమైందని చెప్పాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46).** ప్రభువు తన ఆత్మను తన తండ్రి చేతికి అప్పగించి, ప్రాణాల్ని వదిలాడు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు ఈ ఏడు మాటల్ని ధ్యానిస్తారు. ప్రభువు త్యాగం బట్టి ప్రజలకు గొప్ప రక్షణ భాగ్యం లభించింది. యేసుక్రీస్తు మూడవరోజు సమాధిలో నుంచి లేచి, నలభైరోజులు తన శిష్యులకు, మరికొందరికి కనిపించి, పరలో కానికి ఆరోహణమయ్యారు. అంతేకాదు ఈ సత్యసువార్తను ప్రజలకు చెప్పి, వారిని శిష్యులుగా చేయమని తన శిష్యులకు ఆజ్ఞాపించి, వెళ్లిపోయాడు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభువు జన్మ, మరణ, పునరుత్థానం గూర్చి సత్యసువార్త ప్రకటించబ డుతూనే ఉంది. ఈ సత్యాన్ని అంగీకరించేవారు మాత్రం పరలోక భాగ్యాన్ని పొందగలరు. లేకపోతే నిత్యనరకం వారి కోసం ఎదురుచూస్తోంది. క్రైస్తవులు బలవంతంగా మతమార్పిడుల కు పాల్పడేవారు కారు. కేవలం ప్రభువు ఆజ్ఞను బట్టి, సువార్తను ప్రకటిస్తున్నారే తప్ప బలవంతంగా దేవుడిని నమ్ముకోమని చెప్పరు. ఏది ఏమైనా నేటికీ క్రైస్తవ కుటుంబాల్లో జన్మించి, దేవుడి రక్షణ సువార్తను గ్రహించలేని స్థితిలో అనేకులు ఉన్నారు. ఇదెంతో విచారకరం. ఇకనైనా దేవుడి వెలుగులో పయనిస్తే, సదా ప్రభువును స్తుతించే భాగ్యం లభిస్తుంది.

- పి.వాణిపుష్ప



మనలో కొందరికి నిద్ర సరిగా పట్టదు. ఇంకొందరికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుంటుంది. ఇంకొందరు స్థూలకాయంతో బాధపడుతుంటారు. ఇలాంటి అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అర్ధ మత్స్యాసనం ప్రయత్నించండి.

# ఎన్నో సమస్యలకు పరిష్కారం..




**ఇలా చేయాలి...** మొత్తం శరీరమంతా సౌఖ్యంగా, సదుపాయంగా ఉండేలా కూర్చుని కాళ్లను తిన్నగా ముందుకు చాపాలి. ఎడమ కాలిని మడిచి, మడాన్ని కుడి పిరుదు వద్దకు తీసుకెళ్లాలి. ఎడమ మోకాలిని కుడి పాదానికి తాకించాలి. అంటే కుడి కాలి పాదం ఎడమ మోకాలి వద్ద నేలమీద ఉంటుంది. వెన్నెముక నిటారుగా బిగపట్టినట్టు కాకుండా రిలాక్స్‌డ్‌గా ఉండాలి. ఎడమ చేతిని కుడి మోకాలి పక్కనుంచి తీసుకెళ్లి కుడి పాదపు చీలమండను పట్టుకోవాలి. మొదట్లో ఇలా చేయడం కష్టమనిపిస్తేకంగారుపడొద్దు. కొన్ని రోజుల తర్వాత చేయడం తేలికవుతుంది. వీపు పై భాగాన్ని కుడివైపునకు తిప్పండి. మీకు వీలైనంత వరకూ మాత్రమే చేయండి. కుడిచేతిని వెనుకవైపు పెడుతున్నప్పుడు కుడి భుజం మీది నుంచి చూడండి. మామూలుగా శ్వాస తీసుకుని వదులుతూ శరీరమంతటినీ సౌఖ్యంగా ఉంచుతూ ఈ భంగిమలో కొన్ని నిమిషాలు ఉండి నెమ్మదిగా యథాస్థితికి రండి. ఇదే విధంగా రెండో కాలితో చేయండి.

**ఇవీ ప్రయోజనాలు...**
- నిద్రలేమికి చెక్ పెట్టొచ్చు. పొట్ట, నడుము దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- ఊబకాయం నుంచి బయటపడి సన్నగా, నాజూగ్గా ఉండొచ్చు.
- హృద్రోగాలు, టైప్-2 డయాబెటిస్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు, ఆస్టియో ఆర్థరైటిస్‌ల నుంచి ఉపశమనం లభిస్తుంది.
- కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీ ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులు తగ్గుతాయి.
- వెన్నెముక బలంగా ఉంటుంది. నడుం నొప్పి రాదు. నీ శరీరమంతా దృఢంగా తయారవుతుంది.

**ఎవరు చేయకూడదు...** జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవాళ్లు వెన్నెముక సమస్యలతో బాధపడు తున్నవాళ్లు, గర్భిణీలు ఈ ఆసనం జోలికి వెళ్ల కూడదు. ❑

# రీహైడ్రేట్ అవ్వండిలా..

వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్న పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటి కెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి. . అవేంటంటే..



**నీళ్లు...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ...** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెవన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటినిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు, కూరగాయలు..** కొన్ని పండ్లు కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందొచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్...** సమస్య ఎక్కువై వాంతులు, విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులోఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ఇవి అందుబాటులో లేనప్పుడు లీటర్ నీళ్లలో, 6 చెంచాల చక్కెర, అర చెంచా ఉప్పు కలిపి తాగవతే ఎండ దెబ్బ నుంచి బయట పడొచ్చు. ❑

## చెలి చిట్కా



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

# చిట్టి ముత్యాల లడ్డు



**కావలసిన పదార్థాలు...** శనగపిండి - 2 కప్పులు, యాలకులపొడి - 1 టీ స్పూన్, లెమన్ ఎల్లోకలర్ - చిటికెడు, పంచదార-2 1/2 కప్పులు, ఆరెంజ్ కలర్ - చిటికెడు, రిఫైండ్ నూనె- వేయించటానికి తగినంత

**తయారు చేసే విధానం ...** శనగ పిండిలో 2 కప్పుల నీళ్లు కలిపి దీనిలో కొంత భాగానికి ఆరెంజ్ కలర్ మరియు ఇంకొంత భాగానికి లెమన్ రంగును చేర్చి చిన్న రంధ్రాలు జల్లిడ సహాయంతో దోరగా వేయించుకోండి. మందపాటి గిన్నెలో పంచదారకు కప్పు నీళ్లు చేర్చి తేతపాకం తయారు చేసుకున్న బూందీని పాకంలో సుమారు ఒక గంటసేపు ఉంచి యాలకుల పొడి, కలిపి లడ్డుగా చుట్టుకోండి. ❑

# ఒత్తిడి తగ్గించే మొక్కలు

కొందరు మొక్కల పెంపకం పెద్ద శ్రమ అనుకుంటారు. పొద్దున్నే కూరలు తరగడం దగ్గర్నుంచి రాత్రి ఖాళీ అయిన వంటపాత్రలను శుభ్రపరిచే వరకూ నిరంతరం ఏదో పని చేస్తూనే ఉంటాం. వీటితో పోలిస్తే మొక్కల్ని పెంచడంలో అలసటే కలగదు. మనకు నచ్చే మంచి వ్యాపకం. మీరూ ప్రయత్నించి ఆనందాలను మీ ఖాతాలో జమచేసుకోండి. ప్రత్యేక పోషణ అవసరం లేని ఈ ఔషద మొక్కలతో పని మొదలుపెట్టండి. చిన్న కుండీల్లో సైతం వీటిని సునాయాసంగా పెంచేయొచ్చు.



**ఖస్ ఖస్...** గడ్డిని పోలిన ఈ మొక్కలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్ గుణాలున్నాయి. మంట, గాయాలను తగ్గిస్తుంది. నరాల వ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. అర్థరైటిస్, కీళ్లరోగాలు, కండరాల నొప్పులు చర్మం పగుళ్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కోపం, ఆందోళన, హిస్టీరియాల చికిత్సలో దీన్ని ఔషధంగా ఉపయోగిస్తారు.



**లెమన్ బామ్...** పుదీనాను పోలి ఉండే లెమన్ బామ్ ఆకులు నిమ్మ సువాసనలు వెదజల్లుతాయి. వేసవిలో పూలు పూసి తేనెలా మధురంగా ఉంటాయి. పురుగూపుట్రా, దోమకాటుతో వచ్చే దద్దుర్లు, బొబ్బలకు లెమన్ బామ్ ఆకు లేపనం ఔషధంలా పనిచేస్తుంది. ఈ ఆకుల కషాయంతో జలుబు, జ్వరాలు, అజీర్ణం, నరాల ఒత్తిడి, థైరాయిడ్ సమస్యలు, ఆందోళన, నిద్రలేమి, వాతరోగం, తలనొప్పులు తగ్గుతాయి. ఇంత ఉపయుక్త మైన మొక్క ఇంట్లో ఉంటే ప్రయోజనమేగా! ఇంత మంచి మొక్కను పెంచుకోవడం సంతోషమే కదా ! ❑


# పుచ్చకాయ కేకు



పుట్టినరోజు, పెళ్లిరోజు, వస్తే మనకి ముందుగా గుర్తుకొచ్చేది కేక్. కోయడం వరకూ సరదానే కానీ ఆ క్రీంతో వచ్చే కెలొరీలు మొయ్యడం కష్టమే. అందుకే కెలొరీలు, కొవ్వులేని కేకులని కోయడం ట్రెండుగా మారింది. పుచ్చకాయ ముక్కలని కేక్‌బేస్‌గా ఏర్పాటు చేసి దానిపూ వివిధ రకాల పండ్లని అచ ్చంగా కేక్ తరహాలోనే అలంకరించి కేక్‌లా కోస్తున్నారు. అటు ఆరోగ్యానికీ మంచిది కావడంతో ఇదో ట్రెండుగా మారుతోంది. ❑

ముఖానికి కళ్లు అందాన్నిస్తే.. వాటికి వన్నె తెచ్చేవి కనురెప్పలు. అవి అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తుంటాం. ఇటీవలి కాలంలో అయితే కృత్రిమ కనురెప్పలను కూడా ఉపయోగిస్తున్నారు. అయితే ఇలాంటి పద్ధతుల జోలికి వెళ్లకుండా సహజమైన చిట్కాలను ఉపయోగించడం ద్వారా కూడా కనురెప్పలను ఒత్తుగా, అందంగా, కర్వీగా కనిపించేలా చేయచ్చు. దీనికోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. వంటగదిలో మన చేతికి అందుబాటులో ఉండే పదార్థాలతోనే కనురెప్పలు ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

# కనురెప్పలు పెరగాలంటే..



- ఆముదంలో కనురెప్పలను అందంగా తీర్చిదిద్దే గుణాలున్నాయి. ఈ ఫలితాన్ని పొందడానికి శుభ్రమైన బ్రష్ లేదా దూదిని తీసుకొని దాన్ని ఆముదంలో ముంచి నిద్రపోయే ముందు కనురెప్పలకు రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఈ చిట్కాను క్రమం తప్పకుండా రెండు నెలల పాటు పాటిస్తే. ఒత్తయిన కనురెప్పలు సొంతమవుతాయి. అయితే ఆముదం వల్ల కొందరిలో దద్దుర్లు, ఇతర ఎలర్జీలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ చిట్కాను పాటించే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం తప్పనిసరి.
- గ్రీన్‌టీలో ఉన్న ఫ్లేవనాయిడ్స్ కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదపడతాయి. వేడి నీటిలో గ్రీన్‌టీ బ్యాగ్‌ను ఉంచి చల్లారనివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగ్‌ను బయటకు తీసేయాలి. ఈ నీటిలో దూది ఉండను ముంచి బాగా పిండాలి. దాంతో కనురెప్పల వెంట్రుకలకు మొదళ్ల నుంచి చివరి దాకా రాయాలి. పావుగంట తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది.
- కొబ్బరి పాలలో దూదిని ముంచి ఐలాషెస్‌కు రాసుకుని పది నిమిషాల అనంతరం చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను రోజు పాటించడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరి పాలే కాదు.. కొబ్బరి నూనె కూడా కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. దీనిలో ఉండే సహజకొవ్వులు, ప్రొటీన్లు, లారిక్ ఆమ్లం, విటమిన్ ఇ, ఐరన్ వంటివి కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదం చేస్తాయి. రోజూ కనురెప్పలకు ఈ నూనె రాసుకొని కాసేపు మర్దన చేసుకొంటే చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**.. ఇవి గుర్తు పెట్టుకోవాలి....**

- పై చిట్కాలను పాటించేటప్పుడు మీరు ఉపయోగించే మిశ్రమం కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం వాటిని అప్లై చేసుకోవడానికి ఉపయోగించే దూదిని బాగా పిండి ఆ తర్వాత మాత్రమే రెప్పలకు రాసుకోవాలి.
- కొంతమందికి పదేపదే కళ్లను నలుపుకొనే అలవాటు ఉంటుంది. ఇలా చేస్తే కనురెప్పల వెంట్రుకలు రాలిపోయి. కళ్ల అందం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే ఈ అలవాటును మానడం మంచిది.
- గాలిలోని దుమ్ము, ధూళి, ఇతర మలిన పదార్థాలు ఐలాషెస్‌పై చేరి వాటి అందాన్ని దెబ్బతీయడమే కాకుండా అవి రాలిపోయేలా చేస్తాయి. అందుకే రోజూ ఐలాష్ బ్రష్ ఉపయోగించి వాటిని ఐదు నిమిషాల పాటు శుభ్రం చేసుకోవాలి.
- రసాయనాలతో తయారైన మస్కారా, ఐలైనర్‌లను ప్రత్యేక సందర్భాల్లో మినహా రోజూ ఉపయోగించడం మానుకోవాలి.
- కొందరికి తమ వృతిరీత్యా ఐ మేకప్ వేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారు నిద్రపోయే ముందు దాన్ని తొలగించుకోవాలి.
- కొంతమది తమ కళ్లు అందంగా కనిపించడానికి ఐలాషెస్‌ను కర్లింగ్ చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కనుర్ప్పెల వెంట్రుకలు బలహీనంగా తయారై రాలిపోతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే మస్కారా రాసుకొన్న తర్వాత కర్లింగ్ చేసుకోకూడదు. ❑

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ఆచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాధ్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.

# మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఘెయింట్స్‌తో తలపడుతోంది.నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాద్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

# ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరీప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జులు పాల్గొన్నారు.



# రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్‌మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్తఓమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

# చీరకట్టులో తళుక్కుమన్న హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హర్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.





# ఈడెన్ గార్డెన్స్‌లో షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.


# దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్‌నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.

# ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్ని సార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కష్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్థ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.




# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమీటిల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్షిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్షిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తు చేశారు.



# విఆర్ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు, వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019 లో తన ఉద్యోగులకు విఆర్ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.





# పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోలందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే టాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న టాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై టాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్లు ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




# డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్తకాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్దీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్‌కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఓగా వ్యవహరించిన రాకేష్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.